www.vaarthavedhikasurya.com

RNI: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 15 | గురువారం | 19, జూన్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## రంపచోడవరం ఎన్‌కౌంటర్‌లో
# ముగ్గురు మావోలు మృతి

- మావోలకు మరో ఎదురుదెబ్బ
- మృతుల్లో అరుణ, గాజర్ల రవి, అంజు ఉన్నట్లు గుర్తింపు



**రంపచోడవరం,(వార్త వేదిక సూర్య):** మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. మరో అగ్రనేత హతమయ్యాడు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎదురుకాల్పులు జరిగాయి. దేవీపట్నం మండలం కొండ మొదలు అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టు కీలక నేతలు మృతిచెందారు.

వీరిలో ఇటీవల మృతిచెందిన మావోయిస్టు అగ్రనేత చలపతిరావు భార్య, స్పెషల్ జోన్ కమిటీ సభ్యురాలు అరుణతో పాటు కేంద్ర కమిటీ సభ్యుడుయ గాజర్ల రవి అలియాస్ ఉదయ్, ఏవోబీ స్పెషల్ జోన్ కమిటీ ఏసీఎం అంజు ఉన్నట్లు గుర్తించారు. ఘటనాస్థలంలో మూడు ఏకే 47 రైఫిల్స్‌ను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. 2018లో డుంబ్రిగుడ సమీపంలో జరిగిన ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ హత్య కేసులోఅరుణ నిందితురాలిగా ఉన్నారు. ఆమె స్వస్థలం విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం కరకవానిపాలెం. ఉదయ్‌పై రూ.25 లక్షలు, అరుణపై రూ.20లక్షల రివార్డు ఉంది.

మావోయిస్టుల మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తీసుకు రానున్నారు.

కాల్పులు జరిగిన ప్రాంతానికి మారేడుమిల్లి సీఐ, దేవీపట్నం ఎస్సై, పోలీసు సిబ్బంది బయల్దేరారు.



హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ సెంటర్



# డిజిటల్ భద్రతే ప్రధాన లక్ష్యం

- జీఎస్ఈసీ కేంద్రాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్
- డిజిటల్ భద్రతే దీని ప్రధాన లక్ష్యమని వెల్లడి
- తెలంగాణ రైజింగ్‌లో గూగుల్ తోడ్పాటు అవసరమన్న సీఎం

**హైదరాబాద్,జూన్ 18(వార్త వేదిక సూర్య):** ప్రపంచం మొత్తం డిజిటల్ యుగంగా మారుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. డిజిటల్ సమాచారం భద్రంగా ఉంటే ప్రజలు క్షేమంగా ఉన్నట్లే అని చెప్పారు. హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. జీఎస్ఈసీ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. డిజిటల్ భద్రతే దీని ప్రధాన లక్ష్యమని చెప్పారు. 'గూగుల్ ఇన్నోవేటివ్ కంపెనీ.. మాది ఇన్నోవేటివ్ ప్రభుత్వం. నైపుణ్యాలు పెంచేందుకు స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేశాం. ఉత్తమ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ మారుతోందని ఈ సందర్భంగా అన్నారు.. 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ మారాలన్న లక్షయంతో ముందుకు వెళుతున్నామని అన్నారు. తెలంగాణ రైజింగ్‌లో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తున్నాం అన్నారు. ఇక్కడి మహిళలు ధనిక పెట్టుబడిదారులకు పోటీదారులుగా మారుతున్నారు. ప్రభుత్వంలో నూతన ఆవిష్కరణలు, విధానాలు తీసుకొచ్చాం'అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

ఆసియా పసిఫిక్ ప్రాంతంలో గూగుల్ మొదటి సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇది ప్రపంచంలో ఐదవది మాత్రమే అని తెలిపారు. గూగుల్ ప్రారంభించినప్పటి నుంచి ప్రపంచం మారిపోయిందని.. నేడు మన జీవితాలు పూర్తిగా డిజిటల్‌గా మారాయన్నారు. గోప్యత, భద్రత గురించి నేడు ఆందోళన చెందుతున్నామని తెలిపారు. మిగతా 2లో..

## గోశాలల నిర్మాణం
# ఆలోచన అద్భుతం


- గో సంరక్షణకు కమిటీ వేసి...నన్ను మెంబర్ చేయండి
- సిఎం రేవంత్‌కు ఎమ్మెల్యే రాజాసింగ్ సూచన



**హైదరాబాద్,జూన్18(వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం కొత్త గోశాలలు నిర్మించాలనే నిర్ణయం తీసుకున్నందుకు సీఎం రేవంత్‌రెడ్డికి భాజపా ఎమ్మెల్యే రాజాసింగ్ ధన్యవాదాలు తెలిపారు. వేల సంఖ్యలో ఆవులు, దూడలు, ఎద్దులను కబేళాల్లో అక్రమంగా చంపుతున్నారని ఆరోపించారు. దీన్ని నివారించేందుకు ఏం చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలని కోరారు. 'మోడల్ గోశాలలు నిర్మించే నిర్ణయం చాలా మంచిదని అన్నారు. గో రక్షణ గురించి ఒక స్పెషల్ పోలీస్ ఫోర్స్ ఏర్పాటు చేయండి. అందులో నన్ను కూడా సభ్యుడిగా నియమించండిని రాజాసింగ్ మిగతా 2లో..

## బ్రహ్మోస్ ఏరోస్పేస్ విస్తరణ

- హైదరాబాద్ అనుకూలమన్న సీఎం రేవంత్



**హైదరాబాద్,జూన్ 18 (వార్త వేదిక సూర్య):** హైదరాబాద్‌లో బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థను విస్తరించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. హైదరాబాద్, బెంగుళూరు డిఫెన్స్ కారిడార్ ఏర్పాటు చేసేందుకు అనుకూలమైనవని రేవంత్ వివరించారు. ఇప్పటికే హైదరాబాద్‌లో డిఫెన్స్‌కు సంబంధించి వివిధ సంస్థలు ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. మిగతా 2లో..

## అవును.. ఫోన్
# ట్యాపింగ్ నిజమే..



- నా ఫోన్, నా భర్త ఫోన్, నా దగ్గర వాళ్ళ ఫోన్‌లు ట్యాప్ చేశారు
- ఫోన్ ట్యాప్ జరిగినట్టు స్వయంగా వైవీ సుబ్బారెడ్డి నిర్ధారించారు
- అనాడు ట్యాపింగ్ జరిగిన నా ఆడియో ఒకటి నాకే వినిపించారు
- విచారణకు ఎక్కడికి రమ్మని చెప్పినా వస్తా...
- బైబిల్ మీద ప్రమాణం చేసి చెప్తున్న... ఫోన్ ట్యాపింగ్ పచ్చి నిజం
- రేవంత్, చంద్రబాబు ఫోన్ ట్యాపింగ్ విషయంలో విచారణ వేగవంతం చేయాలి
- జగన్, కేసీఆర్ మధ్య ఉన్న సంబంధం చూసి రక్త సంబంధం కూడా చిన్నబోయింది
- తెలంగాణలో నన్ను రాజకీయంగా, ఆర్థికంగా అణగదొక్కేందుకు ఇద్దరు కలిసి వేసిన స్కెచ్ ఫోన్ ట్యాపింగ్ : ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి సంచలన ఆరోపణలు

**విశాఖపట్నం,జూన్ 18(వార్త వేదిక సూర్య):** నా ఫోన్, నా భర్త ఫోన్, నా దగ్గరి వాళ్ళ ఫోన్లు లు ట్యాప్ చేశారు.. ఫోన్ ట్యాపింగ్ అయ్యింది అనేది ముమ్మాటికి పచ్చి నిజం.. ఆనాడు కేసీఆర్, జగన్ మధ్య మంచి అవినాభావ సంబంధం ఉండేది.. ఒకరికి ఒకరు అన్నట్టుగా ఉండేవాళ్ళు అని మిగతా 2లో..

## ఉగ్రవాదానికి మద్దతిస్తే
# మూల్యం చెల్లించుకోక తప్పదు

- జి7 సదస్సులో ప్రధాని మోడీ స్పష్టీకరణ




**న్యూఢిల్లీ,జూన్ 18(వార్త వేదిక సూర్య):** ఉగ్రవాదం ఎక్కడున్నా, ఏ రూపంలో ఉన్నా అది మానవాళికి ప్రధాన శత్రువని భారత ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కెనడాలో జరిగిన జీ7 సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఉగ్రవాదాన్ని బహిరంగంగా సమర్థించే దేశాలు తగిన మూల్యం చెల్లించుకుంటాయని హెచ్చరించారు. ఏప్రిల్‌లో జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి మానవత్వంపై జరిగిన దాడిగా మోదీ అభివర్ణించారు. ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలకు చోటు ఉండకూడదన్నారు. ఉగ్రవాదం మానవాళికి శత్రువు. ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టే అన్ని దేశాలు దీన్ని వ్యతిరేకించాలి. ప్రపంచ శాంతి, శ్రేయస్సు కోసం మన ఆలోచనలు, విధానాలు స్పష్టంగా ఉండాలి. ఏదైనా దేశం ఉగ్రవాదానికి మద్దతిస్తే మిగతా 2లో..

## జమ్మూ కాశ్మీర్‌లో
# మూడో జోక్యం సహించం

- ట్రంప్‌కు స్పష్టం చేసిన ప్రధాని మోడీ
- భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడి



**న్యూఢిల్లీ,జూన్ 18(వార్త వేదిక సూర్య):** జమ్మూ కాశ్మీర్ అంశంపై పాకిస్థాన్‌తో జరిపే చర్చల్లో మూడో పక్షం మధ్యవర్తిత్వం అవసరం లేదని.. అలా జరగాలని తాము కోరుకోవడం లేదని భారత్ కుండ బద్దలు కొట్టింది. ఈ విషయాన్ని యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ప్రధాని నరేంద్ర మిగతా 2లో..




## ఇక ఫాస్టాగ్ పాస్‌లు
# రానున్నాయి

- 3వేల పాస్‌తో 200 ట్రిప్పులు ఫ్రీ
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రకటన

**న్యూఢిల్లీ,జూన్ 18(అక్షరగళం):** ఫాస్టాగ్ యూజర్లకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. కేవలం రూ. 3వేలు రీచార్జ్‌తో ఫాస్టాగ్ వార్షిక పాస్ అందుబాటులోకి తెస్తున్నట్లు ప్రకటించింది. ఈ పాస్ తీసుకుంటే 200 ట్రిప్పుల వరకు ప్రయాణించే అవకాశం ఉన్నట్లు ఈ మేరకు కేంద్ర మంత్రి గడ్కరీ ఒక ప్రకటన విడుదల చేశారు. ఏడాదికి రూ. 3వేలు రీచార్జ్ చేసుకుని దేశంలో ఎక్కడైనా తిరిగే అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఆగష్టు 15 నుంచి ఈ విధానాన్ని మిగతా 2లో..

## భారాస నాయకులకు రైతు భరోసాపై
# మాట్లాడే అర్హత లేదు

- బిఆర్ఎస్ నాయకులకు మంత్రి తుమ్మల కౌంటర్
- వరుసగా నాలుగోరోజు రైతు ఖాతాల్లో నగదు జమ



**హైదరాబాద్,జూన్18 (వార్త వేదిక సూర్య):** రైతుభరోసా విషయంలో భారాస నాయకులకు తమ ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక హక్కు లేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గతంలో భారాస ప్రభుత్వం ఒక సందర్భంలో మినహా వానాకాలం రైతుబంధు సహాయం ఎప్పుడూ సాగు కాలానికి ముందుగా ఇవ్వలేకపోయింది. ప్రతిసారి ఆలస్యంగా రైతుబంధు నిధులు రైతుల ఖాతాల్లోకి జమ చేసింది. కానీ తాము ప్రకటించిన మేరకు నిధులు విడుదల చేస్తున్నామని అన్నారు. రైతుభరోసా పథకం కింద ఎకరాకు రూ.5 వేల నుంచి రూ.6 వేలకు మిగతా 2లో..



## తెలంగాణ రైతాంగం పక్షాన
# పోరాటానికి సిద్ధం

సాగునీటి ప్రాజెక్టులపై ఉద్దేశ్యపూర్వక నిర్లక్ష్యం

కేసీఆర్ అధ్యక్షతన త్వరలో బీఆర్ఎస్ నేతల భేటీ

**హైదరాబాద్,జూన్18(వార్త వేదిక సూర్య):** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. త్వరలో పార్టీ ముఖ్య నేతలతో కేసీఆర్ సమావేశం కానున్నారు. ఇక రైతుల పక్షాన మరో మిగతా 2లో..

## డిఎన్ఎ పరీక్షలతో
# మృతుల గుర్తింపు

- గుర్తించిన వారి మృతదేహాల అప్పగింత

**అహ్మదాబాద్,జూన్ 18 (వార్త వేదిక సూర్య):** అహ్మదాబాద్‌లో ప్రమాదానికి గురైన ఎయిరిండియా బోయింగ్ విమాన మృతుల గుర్తింపు ప్రక్రియ కొలిక్కి వచ్చింది. డిఎన్ఎ టెస్టుల ద్వారా గుర్తించిన వారి శరీర భాగాలను వారి కుటుంబాలకు అప్పగించారు. విపరీతమైన మిగతా 2లో..





## గోదావరి వృధా జలాలను
# వాడుకోవాల్సిందే

- ఆనాడు కెసిఆర్ అభిప్రాయం కూడా ఇదే
- బనకచర్లకు తరలించలన్న ప్రతిపాదన సమ్మతం కాదు
- బిసి రిజర్వేషన్ల కోసం 17న రైల్‌రోకో
- ఎమ్మెల్సీ కవిత వెల్లడి

**హైదరాబాద్,జూన్18(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాజకీయాల్లో హీట్ పెరుగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై మిగతా 2లో..

# తెలంగాణ రైతాంగం పక్షాన పోరాటానికి సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

పోరాటానికి సిద్ధమవుతున్నారు. తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులపై కాంగ్రెస్ వైఖరికి వ్యతిరేకంగా సమావేశం ఏర్పాటు చేయనున్నారు. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులపై కాంగ్రెస్ చూపిస్తున్న ఉద్దేశపూర్వక నిర్లక్ష్యంపై తెలంగాణ రైతాంగం తరపున పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ రెడీ అయింది. సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ నేరపూరిత నిర్ల క్ష్యంపై చర్చించేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సారథ్యంలో త్వరలోనే కీలక సమావేశాన్ని ఏర్పాటు చేయబోతున్నది. బీఆర్ఎస్ ముఖ్య నాయకులు హాజ రయ్యే ఈ ఉన్నతస్థాయి సమావేశంలో సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అలసత్వం, రైతు వ్యతిరేక వైఖరిపై ప్రధానంగా చర్చిస్తారు. రాష్ట్ర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంపైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మౌనం వహించడంపైన చర్చించనున్నారు. బీఆర్ఎస్ హయాంలో 90 శాతం పూర్తి అయిన పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పక్కనబెట్టడంతో పాటు 2 పిల్లర్లు కుంగాయన్న సాకుతో మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టును ఎండ బెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను నాయకులకు కేసీఆర్ వివరిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యంతో కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో లక్షల ఎకరాల్లో రైతులకు సాగునీరు అందకుండా పోతున్నది. రాజకీయ దురుద్దేశంతోనే అన్నదా తలపైన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్య మంత్రి కక్ష కట్టినట్లు వ్యవ హరిస్తున్న నేపధ్యంలో తదుపరి కార్యాచరణ పై చర్చించను న్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాకుండా ప్రభుత్వం చూపు తున్న అలసత్వం వలన తెలంగాణకు తీరని నష్టం కలుగు తుందని, ఈ అంశంలో ఉద్యమ కార్యా చరణకు బీఆర్ఎస్ ప్రణా ళికలు సిద్ధం చేయనుంది. ఏడాదిన్నర కాలంగా తెలంగాణ రైతు లను నిండా ముంచుతున్న కాంగ్రెస్ ద్రోహాన్ని ఈ కీలక సమా వేశంలో బీఆర్ఎస్ నాయకులు సమ గ్రంగా చర్చించనున్నారు. ఈ క్రమంలో కేసీఆర్ అధ్యక్షతన పార్టీ ముఖ్య నేతలతో కీలక సమావేశం జరగనుంది. రైతుల కొరకు ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని నిర్ణయించారు. కాగా.. జూన్ 15న మాజీ మంత్రి హరీష్‌రావు, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి లేఖ రాసిన విషయం తెలిసిందే. గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. అలాంటి వేళ.. తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆదివారం లేఖ రాశారు. గోదావరి – బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ కారణంగా గోదావరి జలాల్లో తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన 200 టీఎంసీల గోదావరి నీటిని బనకచర్ల వరకు తరలించేందుకు మూడు దశల్లో ప్రాజెక్ట్ డిజైన్, కేంద్రానికి పీఎఫ్ఆర్ సమర్పించడం.. తెలంగాణ నీటి హక్కులను కాలరాయడమేనని ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు ఆ లేఖలో స్పష్టం చేశారు.

# అవును.. ఫోన్ ట్యాపింగ్ నిజమే..

(మొదటి పేజీ తరువాయి)

ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు ఆమె ఇక్కడ విలేకర్లతో మాట్లాడారు. ఇంకా, ఆమె ఏమన్నారంటే.. వీళ్ల సంబంధం ముందు రక్త సంబంధం చిన్నబోయింది. ఇద్దరు ముఖ్యమంత్రులు కలిసి చేసిన జాయింట్ ఆపరేషన్. నా ఫోన్ ట్యాప్ అయినట్లు నాకు స్వయంగా వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. వైవీ సుబ్బారెడ్డి ఆనాడే నిర్ధారించారు.

అప్పుడు వైవీ సుబ్బారెడ్డి మా ఇంటికి వచ్చారు.. నా ఫోన్ ట్యాప్ అవుతున్నట్టు చెప్పారు. ట్యాప్ చేసిన ఒక ఆడియో నాకు స్వయంగా వినిపించారు. ఇప్పుడు సుబ్బారెడ్డి ఒప్పుకుంటాడా.. అంటే అనుమానమే? జగన్ తన సొంత మేనల్లుడు, మేన కోడలు అస్తి కాజేసే అంశంలో సుబ్బారెడ్డి తో అబద్ధాలు చెప్పించాడు. ఇలాంటి పరిస్థితిలో వైవీ సుబ్బారెడ్డి ఒప్పుకుంటాడు అనుకోను. ఫోన్ ట్యాపింగ్ విషయంలో విచారణకు ఎక్కడికైనా వస్తా.. ఏ విచారణను అయినా ఎదుర్కొంట. బైబిల్ మీద ప్రమాణం చేసి ఫోన్ ట్యాపింగ్ జరిగినట్టు నేను చెప్పగలను.

ఫోన్ ట్యాపింగ్ జరిగినట్టు తెలిస్తే మీరు ఏం చేశారు అని నన్ను అడగొచ్చు. ఇది అక్రమం, అనైతికం కదా అని నన్ను అడ గొచ్చు. స్వయంగా మీ ఇంట్లో మీరు వింటే ఎందుకు మౌనంగా ఉన్నారు అని అడగొచ్చు. అనాడు ఉన్న పరిస్థితులు వేరు. అప్పుడు జగన్, కేసీఆర్ చేసినవి అరాచకాలు.. వీరి అరాచకా లతో పోలిస్తే ఫోన్ ట్యాపింగ్ చిన్నది. నేను జగన్ కి తోడబుట్టిన చెల్లెలు. ఆ విషయం మరిచి నేను ఆర్థికంగా, రాజకీయంగా ఎదగకూడదు అని కుట్ర. నా భవిష్యత్ ను పాతిపెట్టాలని ఎన్నో చేశారు. ఇందులో భాగంగానే ఫోన్ ట్యాపింగ్ కుట్ర...

నాకు సపోర్ట్ చేసిన వాళ్లను బెదిరించారు.. రాజకీయంగా నా వాళ్ళు రానివ్వకుండా చేశారు. నా అనుచరులను భయభ్రాంతులకు గురిచేశారు. నేను ఊపిరి తీసుకోవడమే కష్టం చేశారు. నేను తెలంగాణలో పార్టీ పెట్టడం జగన్ కి ఏ సంబంధం లేదు. కేసీఆర్ కోసం నన్ను తొక్కి పెట్టాలని చూశాడు. నా చుట్టూ పరిస్థితులను కష్టతరం చేశాడు. నా సర్వైవల్ కోసం నేను పోరాటం చేశా... నా ప్రతి పోరాటానికి అడ్డు పడ్డారు. ఫోన్ ట్యాపింగ్ జరిగింది వాస్తవం.. ముమ్మాటికి నిజం.. అనాడు ఉన్న ప్రభుత్వాలు ఇప్పుడు లేవు. ఇప్పుడు ఇక్కడ చంద్రబాబు అధికారంలో ఉన్నారు..అక్కడ రేవంత్ రెడ్డి ఉన్నారు.

ఫోన్ ట్యాపింగ్ మీద చర్యలు తీసుకోవాలి.. ఎక్కడకు పిలిస్తే అక్కడకు వస్తా... నేను కేసు పెట్టాలి అనుకుంటే అప్పుడే పెట్టే దాన్ని.. నాకు వ్యక్తిగత కక్ష అంటూ ఏమి లేదు. నా మీద జగన్ కేసు వేసినప్పుడే నేను కేసు వేసే దాన్ని... అమ్మకు ఇచ్చిన ఆస్తి విషయంలో కేసు వేసినప్పుడే నేను కేసు వేసే దాన్ని.. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు ఫోన్ ట్యాపింగ్ విషయంలో దర్యాప్తు ముమ్మరం చేయాలి.

# డిజిటల్ భద్రతే ప్రధాన లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

మన ఆర్థిక వ్యవస్థ, మన ప్రభుత్వం, మన జీవితాలు డిజిటల్‌గా మారాయి. డిజిటల్ సురక్షితంగా ఉంటే, మనం మరింత అభివృద్ధి చెందుతామని చెప్పుకొచ్చారు. అధునాతన సైబర్ సెక్యూరిటీ, భద్రతా పరిష్కారాల కోసం గూగుల్ ఈ సైబర్ సెక్యూరిటీ హబ్‌ను ఉపయోగిస్తున్నందుకు గర్విస్తున్నట్లు తెలిపారు. ఇది నైపుణ్య అభివృద్ధిపై దృష్టి పెడుతుందన్నారు. ఉపాధిని సృష్టించడంతో పాటు దేశం సైబర్ భద్రతా సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. చెడు చేయవద్దన్నది గూగుల్ సంస్థ సిద్ధాంతమని.. ఈ విధానాన్ని తాను ఇష్టపడుతున్నట్లు తెలిపారు. గూగుల్‌లా, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మంచిని మాత్రమే చేస్తుందని నమ్ముతున్నానన్నారు. ఈ విధానం వల్ల ప్రయోజనాలు కొంత నెమ్మదిగా కనిపిస్తాయని.. అయితే మనం దీర్ఘకాలికంగా దృష్టిపెట్టి పనిచేయాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంస్థలు ఉత్తమ పెట్టుబడికి అనుకూల రాష్ట్రం కోసం శోధిస్తే దానికి సమాధానం తెలంగాణ అని వస్తుందన్నారు. సెర్చ్‌లో మొదటి లింక్ హైదరాబాద్ వస్తుందని సీఎం రేవంత్ అన్నారు. దీనిని తెలంగాణ రైజింగ్ అని పిలుస్తామని... 2035 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలను కుంటున్నట్లు చెప్పారు. 1 కోటి మంది మహిళలను కోటీశ్వరు లను చేయాలనుకుంటున్నట్లు తెలిపారు. గూగుల్ ఆఫీస్ పక్కన రెండున్నర ఎకరాల్లో స్వయం సహాయక సంఘాల మహిళల కోసం స్టాల్స్ ఏర్పాటు చేశామని.. రైతులను సంపన్నులుగా తయారు చేయడంతో పాటు సంతోషంగా ఉంచాలను కుంటున్నామని తెలిపారు. యువతలో నైపుణ్యాలు పెంచడంతో పాటు వారికి ఉపాధి కల్పించాలని అనుకుంటున్నట్లు చెప్పారు. అందుకు గూగుల్ మద్దతు కావాలని.. తెలంగాణ రైజింగ్‌కు బ్రాండ్ అంబాసిడర్లుగా కావాలని కోరుకుంటున్నామన్నారు. గూగుల్, హైదరాబాద్ పాత స్నేహితులన్నారు. 2007లో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గూగుల్ తన మొదటి కార్యాలయాన్ని ఇక్కడ ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. దాదాపు 7,000 మంది గూగుల్ ఉద్యోగులు నేడు హైదరాబాద్‌ను తమ ఇల్లుగా భావి స్తున్నారన్నారు. విద్య, భద్రత, మ్యాప్‌లు, ట్రాఫిక్, స్టార్టప్‌లు, ఆరోగ్యం ఇలా అనేక రంగాలలో గూగుల్‌తో కలిసి పని చేస్తున్నా మన్నారు. గూగుల్ ఒక వినూత్న సంస్థ, తమది ఒక వినూత్న ప్రభుత్వమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణ కోసం ట్రాన్స్‌జెండర్‌లను నియమించినట్లు చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వాలు ట్రాన్స జెండర్స్‌ని నిర్లక్ష్యం చేశాయన్నారు. జీహెచ్ఎంసీ కూడా వివిధ పనుల కోసం ట్రాన్స్‌జెండర్‌లను నియమించుకుంటోందన్నారు. నాణ్యమైన విద్య తమ లక్ష్యమని.. ఇందుకోసం యంగ్ ఇండియా నైపుణ్య విశ్వవిద్యాలయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకువస్తున్నామని తెలిపారు. తెలంగాణలో ప్రతీ సంవత్సరం 1.10 లక్షల ఇంజనీర్స్ కాలేజ్‌ల నుంచి వస్తున్నా రని. చాలా మంది విద్యార్థులకు నైపుణ్యం ఉండడం లేదన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపు కోసం ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంలో యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందరికీ ఆరోగ్యం తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇవే తన ప్రధాన ఆవిష్కరణలన్నారు. 'గూగుల్ లాగానే, నా ప్రభుత్వంలో భాగస్వాములైన మహిళలు, యువత, రైతులు, పేదలు, మధ్యతరగతి, సీనియర్ సిటిజన్లు, పిల్లలకు ఉన్నతమైన జీవన ప్రమాణాలు కల్పించాలని కోరుకుంటున్నాను. మనం కలిసి గొప్ప ప్రమాణాలను సృష్టిద్దాం. హైదరాబాద్‌లో మీ కొత్త సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేసినందుకు మరోసారి అభినందిస్తున్నాను.

మేం గర్వపడేలా మీరు పనిచేస్తారని విశ్వసిస్తున్నాను' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఆసియా–పసిఫిక్ రీజియన్‌లో టోక్యో తర్వాత గూగుల్ మొదలుపెట్టిన రెండో సెంటర్ ఇది. ఇక ప్రపంచవ్యాప్తంగా చూస్తే ఇది ఐదవది కావడం గమనార్హం. గతేడాది ఆగస్టులో సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనలో గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి, హైదరా బాద్‌లో ఈ సెంటర్ ఏర్పాటు చేయాలని కంపెనీ ప్రతినిధులను కోరారు. ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత భద్రతా వ్యవస్థలు, ఆన్‌లైన్ సేఫ్టీ టూల్స్‌ను అభివృద్ధి చేయడంలో ఇది కీలకంగా పనిచేయనుంది. ప్రపంచ నిపుణులు, పరిశోధకులు ఇందులో భాగమవుతారు. ఈ కేంద్రం ద్వారా వేలాది ఉద్యోగ అవకాశాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా రాష్ట్ర యువతకు లభించే అవకాశ ముంది. ఐటీ రంగంలో తెలంగాణ మరింత ముందుకు దూసుకుపోతుందన్నది ఈ అభివృద్ధి సంకేతం.

### భారాస నాయకులకు రైతు భరోసాపై
# మాట్లాడే అర్హత లేదు

(మొదటి పేజీ తరువాయి)

పెట్టుబడి సహాయం పెంచి రైతులకు అందజేస్తున్నాం. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఇవ్వాల్సిన యాసంగి సీజన్ సంబంధించిన రైతుబంధు నిధులు ఇవ్వకుండా గత ప్రభుత్వం వదిలేస్తే.. మేం అధికారంలోకి రాగానే ఆ నిధులు కూడా చెల్లించాం. రైతుల సంక్షేమం కోసం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే దాదాపు రూ.77,000 కోట్లు రైతు సంక్షేమం కోసం ఖర్చు పెట్టిన ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని తుమ్మల అన్నారు.

రాష్ట్రంలో రైతుభరోసా పథకం కింద రైతుల బ్యాంకు ఖాతాల్లోకి పెట్టుబడి సాయం జమ కొనసాగుతోంది. మూడో రోజు బుధవారం 4 ఎకరాల విస్తీర్ణం వరకు రైతుభరోసా నిధులు జమ కోసం ప్రభుత్వం మరో రూ.1,313.53 కోట్లు విడుదల చేసింది. మరో 21.89 లక్షల ఎకరాలకు సంబంధించి 6.33 లక్షల మంది రైతులు లబ్ధిపొందుతున్నారు.

ఇప్పటి వరకు మొత్తం రూ.5215.26 కోట్లు రైతుభరోసా కోసం విడుదల చేసి 58.04 లక్షల మంది రైతులకు సాయం అందించినట్లైంది. 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వరుసగా మూడో రోజు రైతుభరోసా నిధులు విడుదల చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఎకరాలతో సంబంధం లేకుండా సాగు యోగ్యమైన అన్ని భూములకు ఈ సహాయం అందిస్తామని స్పష్టం చేశారు.

సీఎం ఇచ్చిన హామీ మేరకు వానాకాలం రైతుభరోసా నిధులు జమ చేస్తున్నాం.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా 9 రోజుల్లో రైతుభరోసా సహాయం పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇప్ప టికైనా భారాస నాయకులు ఆత్మ విమర్శ చేసుకుని ప్రభుత్వంపై విమర్శలు మానుకోవాలి. లేదంటే రైతాంగం ఎప్ప టికీ క్షమిం చదు'అని మంత్రి తుమ్మల అన్నారు.

# గోశాలల నిర్మాణం ఆలోచన అద్భుతం

(మొదటి పేజీ తరువాయి)

సిఎంకు సూచించారు. దేశంలోని ముఖ్యమంత్రులందరిలో గోవులకు సేవ చేసే నిజమైన ముఖ్యమంత్రి ఎవరు అని అడిగితే గుర్తుకు వచ్చే రెండో పేరు మీదేని అన్నారు. . మొదటి పేరు యోగి ఆదిత్యనాథ్, రెండో పేరు రేవంత్ రెడ్డి. ఇలాంటి పనులు చేస్తే మీకు దేశంలో మంచి గుర్తింపు వస్తుంది. తెలంగాణలో గోవధను నిషేధించాలి' అని రాజాసింగ్ కోరారు.గో రక్షణ గురించి ఒక స్పెషల్ పోలీస్ ఫోర్స్ తయారు చేయాలని, అందులో ఒక మెంబర్‌గా తనను కూడా ఉంచాలని ఎమ్మెల్యే రాజాసింగ్ సిఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఈ పనులన్నీ ముఖ్యమంత్రి చేస్తే భారత దేశంలో ఒక మంచి గుర్తింపు దొరుకుతుందని ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు.

తెలంగాణలో గోవుల సంరక్షణకు ఎంత ఖర్చైనా ప్రభుత్వం వెనుకాడబోదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గోవుల సంరక్షణకు సమగ్ర విధానాన్ని రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం ముగ్గురు అధికారులతో ఒక కమిటీని నియమించారు. గోవుల సంరక్షణ కోసం వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలను అధ్యయనం చేయాలని ఈ కమిటీని కోరారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు ఈ కమిటీలో ఉన్నారు. వేములవాడ, యాదగిరిగుట్ట, హైదరాబాద్ నగర సమీపంలోని ఎనికేపల్లి, పశుసంవర్ధక శాఖ విశ్వ విద్యాలయం సమీపంలోని విశాల ప్రదేశాల్లో తొలుత గోశాలలు నిర్మించాలన్నారు. వేములవాడలో కోడెల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ కనబర్చాలని సీఎం సూచించారు.

# "స్టాప్ డయేరియా క్యాంపెయిన్" పై సమీక్ష

**నల్లగొండ,18 జూన్ (వార్త వేదిక సూర్య):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డాక్టర్ పుట్ల శ్రీనివాస్ డిఎంహెచ్ఓ ఆధ్వర్యంలో బుధవారం జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు,ఎమ్.ఎల్. హెచ్. పి. లకు, సూపర్వైజర్లకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ



సమావేశంలో ప్రస్తుతం ప్రజలకు నీటి ద్వారా మరియు దోమల ద్వారా వచ్చే వ్యాధుల గురించి తెలియజేస్తూ, వాటి నివారణ కోసం చేయవలసిన కార్యక్రమాల గురించి వివరించారు. ముఖ్యంగా "స్టాప్ డయేరియా క్యాంపెయిన్" కార్యక్రమం గురించి వివరించారు. ఇందులో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు మరియు జింక్ మాత్రలు అవసరం ఉన్నవాళ్లు సరిగ్గా వాడేటట్లు అవగాహన పెంచాలని సూచించారు. అదేవిధంగా మాతా, శిశు సంరక్షణ సేవలలో భాగంగా ప్రతి గర్భవతిని మూడు నెలల లోపే గుర్తించి వారికి సరియైన సేవలు, సూచనలు చేయాలని సూచించారు. సరిగ్గా పని చేయని వారిని తీవ్రంగా మందలించారు. ఈ నెలాఖరులోపు కచ్చితంగా నూటికి నూరు శాతం సేవలు అందించాలని జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు. అదేవిధంగా కనగల్, పెద్దవోర పి.ఎచ్.సి. లలో మంచిగా సేవలందించినందుకు వైద్యాధికారులను మెచ్చుకున్నారు. ఈనెల 21 నాడు జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం గురించి తెలుపుతూ, ప్రతి సబ్ సెంటర్లో, ఆరోగ్య కేంద్రాలలో ఉదయం ఏడున్నర వరకు యోగ డే నిర్వహించాలని సూచించారు. ఇందులో ప్రజలను, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం వహించేటట్టు చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి , డాక్టర్ రవి , డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డాక్టర్ అరుంధతి, డాక్టర్ కృష్ణ కుమారి మరియు డాక్టర్ తిరుపతి రావు, విష్ణు డిపిఓ వైద్యాధికారులు సూపర్వైజర్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ హరిచందన దాసరిను కలిసిన కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్

**సికింద్రాబాద్ జూన్ 18(వార్త వేదిక సూర్య):** నూతనంగా నియమించిన జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి ను బుధవారం హైదరాబాద్ కలెక్టరేట్ ఆఫీస్ లో మోండా మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మరి ఇంకా ఎన్నో ఇలాంటి ఉన్నత పదవులు చేపట్టాలని



ఆకాంక్షించారు అదేవిధంగా ఆ యొక్క భగవంతుని ఆశీస్సులు మీకు ఎల్లపుడూ ఉండాలని కోరినట్లు తెలియజేశారు. ఆమె వెంట స్థానిక నేతలు ఉన్నారు.

# డిఎన్ఏ పరీక్షలతో మృతుల గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి)

శరీరాలను డెన్ఏ ద్వారా గుర్తించడం కష్టసాధ్యంగా మారినా చివరకు ప్రక్రియను ముగించారు. ప్రమాదం వాటిల్లిన ఐదు రోజుల తర్వాత 163 మృతదేహాల గుర్తింపు పక్రియ పూర్తయింది. దీనికోసం డీఎన్ఏ పరీక్షలపై ఆధారపడిన విషయం తెలిసిందే. 124 భౌతికకాయాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. విమానంలో ఉన్న 242 మందిలో ఒక్కరు మినహా అందరూ, బయట మరో 29 మంది ఈ ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఎయిరిండియా పైలట్ సుమిత్ సభర్వాల్‌కు మంగవారం ముంబయిలో అంత్యక్రియలు నిర్వహించారు. 35 ఏళ్లుగా పనిచేస్తూ ఎంతోమందిని ఆయన తీర్చిదిద్దారని సహచరులు చెమర్చిన కళ్లతో గుర్తుచేసుకున్నారు. మృతిచెందిన సిబ్బందిలో మరికొందరి అంత్యక్రియలు కూడా పూర్తయ్యాయి. ప్రమాదంపై విచారణ చేపట్టిన బృందం మూడు నెలల్లో నివేదిక సమర్పించనుందని పౌరవిమానయాన శాఖ సహాయమంత్రి మురళీధర్ మొహోల్ తెలిపారు. ఎయిరిండియా వద్దనున్న 34 బోయింగ్–787 డ్రీమ్‌లైనర్ విమానాల్లో 12 వాటికి తనిఖీలు పూర్తయ్యాయని, వాటిలో ఎలాంటి లోపాలు బయటపడలేదని పుణెలో విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ నెల 12న బీజే వైద్య కళాశాల హాస్టల్ భవనంపై విమానం కుప్పకూలి, మంటలు చెలరేగడంతో.. అందులోని విద్యార్థులు భయాందోళనకు గురికావడంపై మరో వీడియోలో వెలుగులోకి వచ్చింది. ప్రాణాలు కాపాడుకునేందుకు కొందరు విద్యార్థులు రెండు, మూడు అంతస్తుల్లోని బాల్కనీల నుంచి బెడ్‌షీట్లు, తాళ్ల సాయంతో కిందికి దూకడం అందులో కనిపించింది. భవదానికి ఒకవైపు భారీగా మంటలు చెలరేగగా.. మరోవైపు నుంచి వీరు కిందికి దూకు తున్నట్లు వీడియోలో ఉంది. ప్రమాద బాధితులకు అవసరమైన న్యాయసాయం అందించ డానికి గుజరాత్ రాష్ట్ర న్యాయసేవల సంస్థ ముందుకు వచ్చింది. మానసిక చికిత్స అవసరమైనా తగిన ఏర్పాట్లు చేస్తామని తెలిపింది.

# గోదావరి వృధా జలాలను వాడుకోవాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన ఆమె, ముఖ్యమంత్రి చర్యలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపి, సమస్యకు పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరారు. 'బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు నష్టం జరగదని ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు చెబుతుండగా, గోదావరి జలాలను తరలించేందుకు కేసీఆర్ అప్పుడు ఒప్పుకున్నారని చెబుతున్నారు. ఈ విషయంపై స్పష్టత ఇవ్వాలనుకుంటున్నాను. కేసీఆర్ గోదావరి నీళ్లు సముద్రంలో వృథాగా పోకుండా వాడుకలోకి తేవాలని మాత్రమే అన్నాడు. కానీ, నదుల అనుసంధానం అంశానికి ఎప్పుడూ ఓకే చెప్పలేదు అని ఆమె వివరణ ఇచ్చారు. ఏపీ కోసం చంద్రబాబు పోరాటం చేస్తున్నారని చెబుతున్నారు. అలా అయితే మన సీఎం రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నారు? చంద్రబాబుతో రేవంత్‌కు ఉన్న లాలూచీ ఏమిటి? అని ప్రశ్నించారు. నల్లమల టైగర్ అంటూ కాదు, పని చేసి చూపించండి 'రేవంత్ రెడ్డి నల్లమల టైగర్ అంటూ చెప్పుకుంటున్నారు. అది నిజమే అయితే బొల్లపల్లి రిజర్వాయర్ ప్రాజెక్ట్‌ను నిలిపివేయాలి. లేదంటే, మీరు కేవలం పేపర్ పులి అని ప్రజలకు తేటతెల్లం అవుతుంది,' అంటూ సెటైర్లు వేశారు. 'ఢిల్లీకి హాఫ్ సెంచరీ కొడుతున్నారు కానీ బీసీల కోసం అడగడంలేదు. బీసీ బిల్లు గురించి మోదీని అడగాలి,' అని స్పష్టం చేశారు. బీసీలకు రాజకీయం హక్కులు లభించేలా కేంద్రం వెంటనే బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ, జులై 17న రైలు రోకో నిర్వహిస్తామని ప్రకటించారు. ఢిల్లీకి వెళుతున్న సీఎం.. బీసీ బిల్లు పట్టుకుని తిరిగి హైదరాబాద్‌కు రావాలి అంటూ హెచ్చరించారు.

# ఇక ఫాస్టాగ్ పాస్‌లు రానున్నాయి

(మొదటి పేజీ తరువాయి)

అమలులోకి తీసుకువస్తున్నట్లు గడ్కరీ ప్రకటించారు. ఇక ఈ పాస్ దేశవ్యాప్తంగా ఏ రహదారిపైన ప్రయాణించినా చెల్లుబాటు అవుతుంది. దేశంలో జాతీయ రహదారులపై నిర్బంధ రహిత ప్రయాణాన్ని లక్ష్యంగా పెట్టుకుని, ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ను ప్రవేశపెడుతున్నట్లు కేంద్ర మంత్రి ప్రకటించారు. వాణిజ్యేతర, వ్యక్తిగత వాహనాలకు ఈ అవకాశం కల్పిస్తున్నట్లు ఎక్స్ లో పేర్కొన్నారు. ఫాస్ట్‌ట్యాగ్ అనేది ఒక చిన్న ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ సిస్టమ్. ఇది రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ సాంకేతికతను ఉపయోగించి వాహనాల టోల్ రుసుములను ఆటోమేటిక్‌గా చెల్లించడానికి వీలు కల్పిస్తుంది. దీనిని వాహనం విండ్ స్క్రీన్‌పై అటాచ్ చేసుకుంటారు. టోల్ ప్లాజాల వద్ద ఎక్కువ సేపు ఆగకుండా టోల్ చెల్లించ డానికి అనుమతిస్తుంది. అయితే, ఈ ఇయర్ పాస్‌తో టోల్ ప్లాజాల వద్ద వేచి ఉండే సమయం తగ్గిపోతుంది. దీంతో ప్రయాణం మరింత సులభతరం అవుతుంది. అంతేకాకుండా ఆర్థికంగా కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.

# ఉగ్రవాదానికి మద్దతిస్తే మూల్యం చెల్లించుకోకతప్పదు

(మొదటి పేజీ తరువాయి)

అందుకు ఆ దేశం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని మోదీ పేర్కొన్నారు. గ్లోబల్ సౌత్ దేశాలు అనిశ్చితి, సంఘర్షణలతో ఎక్కువగా బాధపడుతున్నాయని మోదీ వ్యాఖ్యానించారు. ఆహారం, ఇంధనం, ఎరువులు, ఆర్థిక సంక్షోభాలతో ముందుగా దెబ్బతినేది వారేనన్నారు. గ్లోబల్ సౌత్‌లో నెలకొన్న ఆందోళనలు, ప్రాధాన్యతలను ప్రపంచ వేదికపై లేవనెత్తడాన్ని భారత్ తన బాధ్యతగా భావిస్తోందన్నారు. ఇక, ప్రధాని డీప్‌ఫేక్ గురించి కూడా మాట్లాడారు. ఇది చాలా ఆందోళన కలిగించే విషయమన్న మోదీ.. ఏఐ జనరేటెడ్ కంటెంట్‌పై వాటర్ మార్కింగ్ లేదా స్పష్టమైన గుర్తు ఉండాలన్నారు. ఈ శతాబ్దంలో సాంకేతికతపై పరస్పర సహకారం అవసరమన్నారు. కృత్రిమ మేధస్సు చుట్టూ ఉన్న ఆందోళనలను పరిష్కరించి, ఆవిష్కరణలు ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పర్యటన నేపథ్యంలో మోదీ కెనడా ప్రధాని మార్క్ కార్నీ, యూకే ప్రధాని కీర్ స్టార్మర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, జపాన్ ప్రధాని షిగెరు ఇషిబాతో సహా పలువురు ప్రపంచ నాయకులను కలిశారు. మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని ఐరోపాలోని క్రొయేషియాకు వెళ్లనున్నారు. ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి.

# జమ్మూ కాశ్మీర్‌లో మూడో జోక్యం సహించం

(మొదటి పేజీ తరువాయి)

మోదీ స్పష్టం చేశారు. ఈ మేరకు భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ బుధవారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో వెల్లడించారు. జీ 7 సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోదీ కెనడా వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా యూఎస్ అధ్యక్షుడు ట్రంప్‌కు జమ్మూ కశ్మీర్ అంశంపై ఫోన్ ద్వారా ప్రధాని మోదీ స్పష్టం చేశారని ఆయన వివరించారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో కాల్పుల విరమణ ఒప్పందాన్ని తొలుత తెరపైకి పాకిస్థాన్ తీసుకు వచ్చిందని ఈ సందర్భంగా ట్రంప్‌కు ప్రధాని మోదీ గుర్తు చేసినట్లు వివరించారు. మంగళవారం రాత్రి ప్రధాని మోదీతో ట్రంప్ ఫోన్‌ల్లో మాట్లాడారని చెప్పారు. ఆ క్రమంలో ఆపరేషన్ సిందూర్‌పై ట్రంప్ వివరాలు అడిగినప్పుడు.. అందుకు సంబంధించిన అంశాలను ఆయనకు ప్రధాని మోదీ సోదాహరణగా వివరించారని పేర్కొన్నారు. క్రమంలో జమ్మూ కశ్మీర్ విషయంలో మూడో పక్షం మధ్యవర్తి త్వాన్ని అంగీకరించే ప్రసక్తే లేదని ట్రంప్‌కు మోదీ స్పష్టం చేశారన్నారు. తద్వారా భారత్, పాకిస్థాన్ మధ్య పలు దఫాలుగా చర్చలు జరిపి.. ఇరుదేశాల మధ్య యుద్ధాన్ని తానే నిలువరించా నంటూ ట్రంప్ చేస్తున్న ప్రకటనలకు ప్రధాని మోదీ బలమైన సమాధానం ఇచ్చినట్లు అయిందని విక్రమ్ మిస్రీ వివరించారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం ప్రధాని మోదీ తొలిసారి జాతిని ఉద్దేశించి మాట్లాడుతూ.. పాకిస్థాన్‌లో చర్చలు జరిపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పాక్ అక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను నాశనం చేసి.. ఆ ప్రాంతాన్ని భారత్‌కు తిరిగి ఇవ్వాలని ఆయన స్పష్టం చేసిన విషయం విదితమే.

ప్రిల్ 22వ తేదీ జమ్మూ కశ్మీర్ అనంతనాగ్ జిల్లాలోని పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు మరణించారు. ఈ ఘటనకు తామే బాధ్యులమంటూ ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌పై భారత్ తీవ్ర ఆంక్షలు విధించింది. అదే తరహాలో పాకిస్థాన్ సైతం భారత్‌కు వ్యతిరేకంగా కీలక నిర్ణయాలు తీసుకుంది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆ క్రమంలో పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను ఆపరేషన్ సిందూర్ పేరిట భారత్ సైన్యం దాడులు నిర్వహించి.. ధ్వంసం చేసింది.

# బ్రహ్మోస్ ఏరోస్పేస్ విస్తరణ

(మొదటి పేజీ తరువాయి)

జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బ్రహ్మోస్ ఏరోస్పేస్ ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. బ్రహ్మోస్ ఏరోస్పేస్ ఎండీ / సీఈవో డా, జైతీర్థ్ ఆర్. జోషి, బ్రహ్మోస్ హైదరాబాద్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ సూరంపూడి సాంబశివ ప్రసాద్, డీఆర్‌డీఎల్ డైరెక్టర్ జీ.ఏ. శ్రీనివాస మూర్తి, తదితరులు సీఎంతో భేటీ అయ్యారు. దేశంలో పెట్టుబడులకు తెలంగాణ అనుకూల ప్రదేశమని చెప్పారు.బ్రహ్మోస్ ఏరోస్పేస్ విస్తరణకు తెలంగాణ, హైద రాబాద్‌ను ఎంచుకోవాలని, ప్రభుత్వం వైపు నుంచి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. సీఎం వాదనలపై బ్రహ్మోస్ ఏరోస్పేస్ బృందం సానుకూలంగా స్పందించింది. ఈ భేటీలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు.






### జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్‌ను కలిసిన
## కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

**సికింద్రాబాద్, జూన్ 18 (వార్త వేదిక సూర్య):** కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ ను కలిసి డివిజన్ లోని పలు అభివృద్ధి పనులను నిధులు మంజూరు చేయాలని లేఖ అందించారు ఈ సందర్భంగా సీతాఫల్మండి డివిజన్‌లోని భవాన్ నగర్ నుండి మహ్మద్ గూడ వరకు ఉన్న నాలా పునర్నిర్మాణ పనుల నిధులు నవంబర్ 2022లో జరిగిన జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సమావేశంలో మంజూరయ్యాయి అని ఇప్పటివరకు ఈ ప్రాజెక్ట్ అమలు జరగకపోవడం వల్ల సంబంధిత ప్రాంతాల నివాసితులకు అసౌకర్యం మరియు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని త్వరగా ఈ పనులు చేపట్టాలి అని లేఖలో తెలిపారు. అలాగే మా స్థానిక శాసనసభ్యులు శ్రీ టి. పద్మారావు గౌడ్ గారు సీతాఫల్మండి మున్సిపల్ వార్డులో పలు అభివృద్ధి పనులను ప్రతిపాదించారు. ఈ అభివృద్ధి పనులు మంజూరయ్యాయి. ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈ క్రింద పేర్కొన్న పనులను వెంటనే ప్రారంభించేందుకు సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని కమిషనర్ గారికి లేఖలో తెలిపినట్లు పేర్కొన్నారు

## మేడిబావి, మైలర్ గడ్డ ప్రాంతంలో పర్యటించిన కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

**సికింద్రాబాద్, జూన్ 18 (వార్త వేదిక సూర్య):** కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల మేడిబావి ప్రాంతంలో స్థానికుల ఫిర్యాదు మేరకు నూతన సీసీ రోడ్ ఏర్పాటు చేయాలని,రైల్వే ట్రాక్ పక్కన ఉన్న గృహాలకు రిటర్నింగ్ వాల్ నిర్మించాలని కోరారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రిటర్నింగ్ వాల్ అంశంపై ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ గారి దృష్టికి తీసుకెళ్లి రిటర్నింగ్ వాల్ నిర్మించే దిశగా కృషి చేస్తా అని హామీ ఇచ్చారు సీసీ రోడ్ ప్రపోజల్స్ పెట్టమని అప్రూవల్ రాగానే సీసీ రోడ్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు అనంతరం మైలర్ గడ్డ బరోడా బ్యాంక్ ప్రక్కన గల్లీలో



త్రాగు నీరులో కలుషితమైన నీరు వస్తుందని కార్పొరేటర్ గారి దృష్టికి తీసుకురాగా అధికారులతో కలిసి పర్యటించారు వాటర్ లైన్ లీకేజీ కారణంగా కలుషిత నీరు వస్తుందని గుర్తించారు త్వరగా చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచే వేగంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ కుషాల్, నాయకులు అనిత,కుమార్,స్థానికులు తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి విషయంలో వెనకడుగువేయం
### - ఎమ్మెల్యే దానం నాగేందర్

**సికింద్రాబాద్,జూన్18(వార్తవేదికసూర్య):** అభివృద్ధి విషయంలో వెనకడుగువేయమని మాజీ మంత్రి ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ అన్నారు. బుధవారం సోమాజిగూడ డివిజన్ గ్రీన్ ల్యాండ్స్ నీరజ్ పబ్లిక్ స్కూల్, అమీర్పేట్ శాంతినగర్ పలు చోట్ల నూతనంగా నిర్మించిన సిసి రోడ్ల పనులను ముఖ్య అతిథిగా



హాజరై స్థానిక కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దానం నాగేందర్ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి పనులు సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు కార్యక్రమంలో సాదాక్ మంజిల్ కాలనీ నివాసులు కెప్టెన్ సత్యనారాయణ, అశోక్ యాదవ్, లోహిత్ యాదవ్, రాజేందర్ యాదవ్ అదేవిధంగా అమీర్పేట్ శాంతినగర్ కాలనీ వాసులు జి. సత్యనారాయణ యాదవ్, పరమేశ్వరరావు, సుధాకర్, సి.హెచ్ రాజు యాదవ్, నాగరాజు విజయ్ యాదవ్, హరికృష్ణ, బాషా, ఎన్.గణేష్, రవి తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల పనితీరు పరిశీలించిన ఎంపీడీవో శైలజ రెడ్డి

**మహేశ్వరం, 18 జూన్ (వార్త వేదిక సూర్య):** మండల అభివృద్ధి అధికారి పి. శైలజ రెడ్డి,గ్రామ పంచాయతీని తనిఖీ చేయడం జరిగింది. ఘట్పల్లిపంచాయతీ యందు మంజూరి అయిన ఇందిరమ్మ ఇండ్ల ప్రోగ్రెస్ ఎన్ని మార్క్ ఔట్ అయ్యాయి. ఎన్ని బేస్మెంట్ పూర్తి అయినాయి. అని ఘట్‌పల్లి పంచాయతీ కార్యదర్శి శ్రీమతి శిరీషని లాబ్దిదారుల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు .మరియు ఘట్పల్లి పంచాయతీ నర్సరీ తనఖి చేసి పాత్ వే, శిఫ్టింగ్ గ్రేడింగ్ ,తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు.



ఇందులో మండల అభివృద్ధి అధికారి పి.శైలజ రెడ్డి, ఏపిఓ పరిమళ, పంచాయతీ కార్యదర్శి శ్రీమతి శిరీష,పాల్గొన్నారు.

# వర్షాలకు ముందు జాగ్రత్త.. "సమస్యలు తీరుస్తాం"..

### లేక్ వ్యూ కాలనీ వాసులకు కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి హామీ

**మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 18 (వార్త వేదిక సూర్య):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డు లేక్ వ్యూ కాలనీలో నెలకొన్న డ్రైనేజ్, రోడ్ల సమస్యలపై బుధవారం రోజున రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆకస్మిక పర్యటన నిర్వహించారు. కాలనీ వాసుల వినతులపై స్పందించిన ఆయన, స్థానికంగా భూగర్భ డ్రైనేజ్ లేకుండా మట్టి రోడ్ల కారణంగా వర్షాకాలంలో ఎదురవుతున్న సమస్యలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్‌బీ, జీహెచ్ఎంసీ అధికారులతో పాటు పార్టీ నేతలు కూడా పాల్గొన్నారు.

డ్రైనేజ్ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించిన కార్పొరేటర్, నూతన పైప్‌లైన్ పనుల కోసం తగిన ఎస్టిమేషన్ సిద్ధం చేసి మంజూరుకు పంపించాలని తెలిపారు. అలాగే సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేసి తక్షణమే చర్యలు ప్రారంభించాలని సూచించారు. కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,





ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వర్షాకాలం గడపేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలు తమ సమస్యలు నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

ఈ పర్యటనలో వాటర్ బోర్డు సూపర్వైజర్ ప్రసాద్, జీహెచ్ఎంసీ ఏఈ నరసింహమూర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ భాను, మాజీ డివిజన్ ప్రెసిడెంట్ అడికి జనార్దన్, నాయకులు ఎన్ని శ్రీనివాస్ రెడ్డి, మన్మోహన్ రెడ్డి, శర్మ, నర్సిరెడ్డి, గయాదర్, అభిషేక్ తలారి, చిన్న కొండల్, శంకర్, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ నూతన కమిషనర్ నవీన్ నికోలస్‌ను కలిసిన టియుటిఎఫ్ సంఘ నేతలు

**సికింద్రాబాద్, జూన్ 18 (వార్త వేదిక సూర్య):** బుధవారం తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టయుటిఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు(ఆర్.వి) ఆధ్వర్యంలో పాఠశాల విద్యాశాఖ నూతన కమిషనర్ మరియు విద్యా సంచాలకులు ఈ నవీన్ నికోలస్ ను మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానించి, సంఘ దైనందిని అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ఉన్న వివిధ సమస్యలపై వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లచ్చిమల్ల వెంకన్న, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్తలూరి వెంకటేశ్వరరావు, మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఆక గణేష్ గార్లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న క్రింది సమస్యలు వారి దృష్టికి తేవడం జరిగింది.





1. పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయులు మరియు స్కూల్ అసిస్టెంట్ పోస్టులను అర్హత కలిగిన ఉపాధ్యాయులతో ప్రమోషన్ ఇచ్చి వెంటనే నింపాలి.
2. మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లుల జారీలో జరుగుచున్న జాప్యాన్ని నివారించాలి.
3. మండల విద్యాధికారి మరియు జిల్లా విద్యాధికారి పోస్టులను రెగ్యులర్ వారితో నింపి పర్యవేక్షణను పెంచాలి.
4. చాలా జిల్లాల్లో గత సంవత్సరపు స్కావెంజర్ బిల్లులు జమ కాలేదు. కావున వాటిని వెంటనే జమ అయ్యే విధంగా చూడాలని కోరుచున్నాము. ఈ సంవత్సరం స్కావెంజర్ బిల్లులు డైరెక్టుగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అకౌంట్‌లో జమ చేయాలి.
5. చాలా పాఠశాలల్లో సాంకేతిక విద్య కోసం కంప్యూటర్లు మరియు టి. వి. లను ఏర్పాటు చేసినందున సెక్యూరిటీ కోసం నైట్ వాచ్ మెన్లను ఏర్పాటు చేయాలి.
6. మధ్యాహ్న భోజన కార్మికులకు జీతాలు మరియు బిల్లులు ప్రతి నెల వచ్చే విధంగా చూడాలి.
7. ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే విద్యా వాలంటీర్లతో భర్తీ చేయాలి.
8. గత సంవత్సరం ఇచ్చిన వర్క్ అడ్జస్ట్మెంట్ ఆర్డర్స్ ను పునః పరిశీలన చేసి వారి మాతృ స్థానంలో విద్యార్థులు పెరిగితే వారిని తిరిగి వారి స్థానంలోకి పంపాలి.
9. పండిట్ మరియు వ్యాయామ ఉపాధ్యాయుల అప్గ్రేడేషన్ వల్ల సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు జరుగుచున్న నష్టాన్ని నివారించడానికి ఇస్తా అన్న ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.

# పిల్లల మానసిక శారీరక ఆరోగ్యం ఎదుగుదలకు అంగన్వాడీ కేంద్రాలు బలమైన పునాది

### బూరుగుపల్లి అంగన్వాడి కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసాలు, గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం
### మెదక్ డి.డబ్ల్యు.ఓ హైమావతి

**పెద్దశంకరంపేట, 18 జూన్ (వార్త వేదిక సూర్య):** పిల్లల ఎదుగు దళకు అంగన్వాడీ కేంద్రాల్లో అధించే ఆహారం వారి ఎదుగుదలకు బోధించే విద్య వారి భవిష్యత్తుకు మంచి పునాదులు వేస్తాయని మెదక్ డి డబ్ల్యు ఓ హైమావతి అన్నారు.. బుధవారం పెద్ద శంకరంపేట మండలం బూరుగుపల్లి అంగన్వాడి కేంద్రంలో పిల్లల తల్లులతో సమావేశం నిర్వహించారు.

అనంతరం మాట్లాడుతూ రెండున్నర నుండి 5 సంవత్సరాల లోపు బాల బాలికలను అంగన్వాడీలో చేర్పించడం ద్వారా బాలామృతం, పాలు, గుడ్లు తో పాటు ఒక పూట పోషకాహారంతో కూడిన భోజనం అందించడం వల్ల పిల్లల ఎదుగుదలకు ఇవి తోడ్పడతాయని తెలిపారు.. తెలుగు, ఆంగ్లం, గణితం కు సంబంధించిన ప్రాథమిక భావనలను ఆకర్షణీయమైనటువంటి చార్టులు, ప్లే కార్డులు, బొమ్మలు, శ్రవణ పరికరాలతో విద్యార్థులకు బోధించడం ద్వారా ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు విద్యాభ్యాసం సులువుగా అవుతుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీలకు బాలింతలకు ఒక పూట భోజనం, పాలు గుడ్లు బిడ్డ ఎదుగుదల కోసం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా బూరుగుపల్లి అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసాలు గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గ్ సిడిపిఓ పద్మలత, సూపర్వైజర్ పుష్పలత, పోషణ కోఆర్డినేటర్ వెంకట్, అంగన్వాడీ టీచర్లు జి స్వరూప,అనందా, శాంతి,పార్వతి,అనిత గర్భిణీలు బాలింతలు పిల్లలు పాల్గొన్నారు.

# మహేశ్వరం మండల రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### మహేశ్వరం మండల అధ్యక్షుడు ఆంగోత్ రాజు నాయక్

**మహేశ్వరం, 18 జూన్ (వార్త వేదిక సూర్య):** మహేశ్వరం మండల రైతుల కోసం బీఆర్ఎస్ పార్టీ తరుపున మేము విన్నవించేది హెచ్చరించేది ఏమనగా మా మహేశ్వరం మండలం లోని రైతుబంధుకు అర్హలైన రైతుల మొత్తం 13,470 మంది గాను వ్యవసాయ యోగ్యమైన భూమి 19,817 ఎకరాల భూమి కలదు. గత ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండు దఫాలుగా అంటే ఖరీఫ్, పంటలకు గాను క్రమం తప్పకుండా ఎకరానికి రూ 5,000/– చొప్పున రైతుల ఖాతాలో జమచేయడం జరిగింది. కాని ఈ ప్రభత్వం వచ్చిన రెండు సంవత్సరాల నుండి ఏ ఒక్క రైతుకు రైతుబంధు ఇచ్చిన పాపాన పోలేదు. ఎలాంటి ఆంక్షలు లేకుండ మొత్తం రైతులకు రైతుబంధు ఇస్తానని ప్రగల్బాలు పలికి మా యొక్క మహేశ్వరం మండలాన్ని మినహాయిస్తూ పథకాన్ని కొనసాగిస్తామని చెప్పడం హస్యాస్పందంగా ఉంది..

ఈ పభుత్వం రైతు వ్యతిరేక విదానాలను కొనసాగిస్తే రెతులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ నాయకులు అధికార పార్టీ నాయకులను, కార్యకర్తలను అధికారులను గ్రామాలలో తిరుగనివ్వబోమని హెచ్చరిస్తూ,మహేశ్వరం మండలం లోని మొత్తం 13.470 మంది రైతుల ఖాతాలకుగాను,19,817 ఎకరాలకు రైతుబంధు వేసేవరకు



యావత్ మహేశ్వరం మండల రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తూ ఉంటామని ఒకవేళ మీరు ఇలాంటి రైతు వ్యతిరేక కార్యకలాపాలు కొనసాగిస్తే రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము. ఈ పథకం ద్వారా కేవలం మహేశ్వరం మండల రైతులకు వందల కోట్ల రూపాయలు బకాయి పడ్డారు. ఈ రోజున రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తూ ఈ రోజు మొదలుకొని రెండు రోజులలో రైతుబంధు మొత్తాన్ని రైతుల ఖాతాలో వేయని మెడల వ్యవసాయ కార్యాలయాన్ని తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని మహేశ్వరం రైతుల పక్షాన హెచ్చరిస్తున్నాము.కార్యక్రమంలో పి.ఏ.సి.ఎస్ వైస్ చైర్మన్ దేవరపల్లి.వెంకటేశ్వర రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు



అంగోత్.రాజు నాయక్, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వర్కల యాదగిరి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల.చెంద్రయ్య ముదిరాజ్, పోతర్ల,అంబయ్య, స్వర్ణగంటి.ఆనందం, మునగపాటి. నవీన్, కొత్తపల్లి.దేవరం, దేవుల నాయక్, మాజీ కో–ఆప్షన్ సభ్యులు ఆదిల్ అలీ, పి.ఏ.సి.ఎస్ డైరెక్టర్ కాడమోని.ప్రభాకర్, మాజీ సర్పంచులు కొర్పోల్ ప్రభాకర్ రెడ్డి, బండారి.పాండు, సిల్వా రెడ్డి, మాజీ ఎంపీటీసీలు రాయప్ప, మాజీ ఉపసర్పంచ్ నర్సింగ్, గ్రామ శాఖ అధ్యక్షులు దుద్దు.కృష్ణ యాదవ్, శివ, బొల్లు శ్రీశైలం, వంగూరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి కోసం కన్న తండ్రిని కడతేర్చిన కసాయి కొడుకు

### రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలో దారుణం

**మహేశ్వరం, 18 జూన్ (వార్త వేదిక సూర్య):** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధి పులుమామిడి గ్రామంలో దారుణం తండ్రిని దారుణంగా హత్య చేసిన కొడుకు శేఖర్, అదుపులో నిందితుడు.తనకు ఉన్న అరా ఎకరా పొలాన్ని అమ్మేస్తామని కొంతకాలంగా తండ్రి ,జంగయ్యను కొడుకు శేఖర్ అడిగేవాడు, తండ్రి పొలం అమ్మేందుకు అంగీకరించక పోవడంతో అర్ధరాత్రి తలపై రాయితో కొట్టి దారుణ హత్య చేశాడు శేఖర్ పోలీసుల అదుపులో కొడుకు శేఖర్, సంఘటన స్థలానికి చేరుకున్న కందుకూరు పోలీసులు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.



## భావన రుషి కాలనీ శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్‌లో మురుగునీటి కష్టాలు - ఫంక్షన్లకూ దూరం!

**మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 18 (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్, మైలర్‌దేవ్‌పల్లిలోని భవన రుషి కాలనీలో ఉన్న శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ భవనం డ్రైనేజీ సమస్యతో అల్లాడుతోంది. ట్రస్ట్ ప్రాంగణంలో నిలిచిపోయిన మురుగునీరు తీవ్ర దుర్వాసన వెదజల్లుతూ, ప్రజారోగ్యాన్ని ప్రమాదంలో పడేయడమే కాకుండా, పేద కుటుంబాలు శుభ కార్యాలు జరుపుకోవడానికి కూడా ఆటంకంగా మారింది. మురుగునీటి సమస్య కారణంగా, మా ట్రస్ట్ భవనాన్ని ఫంక్షన్లకు అద్దెకు ఇవ్వలేకపోతున్నాం. ముఖ్యంగా పేద కుటుంబాల వారు తక్కువ ఖర్చుతో ఇక్కడ ఫంక్షన్లు చేసుకోవడానికి వస్తారు. ఈ మురికి వల్ల వారికి మేము సహాయం చేయలేకపోతున్నాం అని ట్రస్ట్ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు రోజులుగా ఈ సమస్య ఉన్నా, జలమండలి అధికా రులు పట్టించుకోవడం లేదని వారు వాపోయారు. ఈ మురుగునీరు వల్ల పారిశుద్ధ్య సమస్యలు తలెత్తి, అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం



ఉందని, తద్వారా ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని ట్రస్ట్ ప్రతినిధులు ఆందోళన చెందుతున్నారు.

అధికారులు తక్షణమే ఈ సమస్యను పరిష్క రించి, ట్రస్ట్ భవనం తిరిగి పేదలకు అందుబాటులోకి వచ్చేలా చూడాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# గొల్ల కురుమల కులవృత్తి కాపాడుకోవటానికి సమిష్టిగా పోరాడాలి

**జీవో 559 సాధించి 1016 అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి**

**గొర్రె కాపరుల సంక్షేమ సంఘ సమావేశంలో నాయకుల పిలుపు**

**యాదాద్రి కాపరుల సంఘ నూతన కమిటీ ఎన్నిక**



**యాదాద్రి భువనగిరి, 18 జూన్ (వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రంలోని గొల్ల కురుమల కులవృత్తి కాపాడుట కోసం జీవో నెంబర్ 559 మరియు 1016 అమలు కోసం గొల్ల కురుమలు పోరాడి సాధించుకోవాలని గొల్ల కురుమల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అయోధ్య యాదవ్ అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఎన్నికలను స్థానిక భువనగిరి పట్టణంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు అయోధ్య యాదవ్, మాజీ ఎంపీపీ నరాల నిర్మల వెంకటేష, సమక్షంలో యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా దేశ బోయిన సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు జల్లి నరసింహులు, ప్రధాన కార్యదర్శిగా సోము రమేష్ యాదవ్ 15 మందితో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు అయోధ్య యాదవ్ మాట్లాడుతూ గొల్ల కురుమల సంక్షేమం అభివృద్ధి కోసం కలిసికట్టుగా పోరాడి సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. గత ప్రభుత్వము చేసిన పథకాలు వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వము పునరుద్ధరించి గొల్ల కురుమలను ఆదుకోవాలని అన్నారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి గొల్ల కురుమకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, గొల్ల కురుమలు పిడుగులు అకాల వర్షాలు మృతిచెందితే ఐదు లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని, గొర్రెలకు ప్రభుత్వ ఇన్సూరెన్స్, గొర్రెల మేకలు కుక్కల బెడద నక్కల దాడి పిడుగు పడి చనిపోయిన గొర్రెలకు గొర్రె కాపరులకు ఆర్థిక సాయం అందజేయాలని డిమాండ్ చేశారు. నూతన కమిటీ జిల్లాలోని గొల్ల కురుమలను సమన్వయం చేసి సమస్యల పరిష్కారానికి పోరాడాలని, ఎన్ఎల్ఎం స్కీం లో అన్ని బ్యాంకుల కాంసెన్ట్ తో కోటి రూపాయల రుణాలను ఇవ్వాలని ప్రభుత్వ భూములు మేతకు గొల్ల కాపరులకు అనుమతులు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సందర్భంగా మహిళా నాయకురాలకు మాజీ ఎంపీపీ నరాల నిర్మల వెంకటేష్ ప్రధాన కార్యదర్శి కే జ్యోతి బలరాం, నూతన సభ్యులు లను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేశ బోయిన నరసింహ, వీరేష్, ఆనంద్, బాలయ్య, శ్రీశైలం, గౌరయ్య, గణేష్, శ్రీనివాస్ యాదవ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి పచ్చిమట్ల చేయూత

**మృతుని కుమార్తెలకు 60 వేలు స్కూల్ ఫీజు చెల్లింపు**

**ప్రజా సేవే లక్ష్యంగా పేదలకు అండగా ఉంటా**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్**





**యాదాద్రి భువనగిరి,18 జూన్ (వార్త వేదిక సూర్య):** భువనగిరి: మండలంలోని చందుపట్ల గ్రామంలోని నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ అండగా నిలిచారు. గ్రామానికి చెందిన గుర్రం రామచంద్రయ్య కుమారుడు గుర్రం బిక్షపతి ( 45)ఇటీవల గుండె పోటుతో మృతి చెందగా, ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నట్లు తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ చేయూతనివ్వాలని నిర్ణయించుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ఇద్దరి కుమార్తెల చదువులకు సంబంధించి స్కూల్ ఫీజులు మరియు బుక్స్ చెల్లించి ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. అదే విధంగా చిన్న కుమార్తె కి మిగతా 3 సంవత్సరముల ఫీజు అనగా (10th క్లాస్ వరకు ) కడతానని హామీ ఇచ్చినాడు. ఇచ్చిన హామీ మేరకు బుధవారం భువనగిరి మున్సిపల్ పట్టణంలోని ఇండియా మిషన్ హై స్కూల్ యాజమాన్యానికి 60 వేల రూపాయలు చెల్లించి ఆ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు. ఈసందర్భంగా వారి కుటుంబ సభ్యులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ కు కృత్షతలు తెలిపారు. ఈ సందర్భంగా శివరాజ్ గౌడ్ మాట్లాడుతూ ప్రజాసేవ లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చిన తాను పేదలకు అండగా ఉండి తనతో అయ్యే సహాయ సహకారాలను అందిస్తానని తెలిపారు. పేద మధ్యతరగతి కుటుంబాల కష్టాలు బాధలు తనకు తెలుసు అన్నారు. తండ్రి లేని పిల్లలు ఎన్నో ఇబ్బందులకు గురవుతారు. అటువంటి కుటుంబాలను చేదోడు వాదోడుగా ఆదుకుని నిలబెట్టి అభివృద్ధి చేయాల్సిన బాధ్యత సమాజ సేవకులమని చెప్పుకునే ప్రతి ఒక్కరు పేదలకు అండగా ఉండాలని కోరారు. ఈకార్యక్రమములో చందుపట్ల మాజీ సర్పంచ్ వల్లందాస్ ఆదినారాయణ, బింగి బిక్షపతి పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు, చింతకింది శ్రీధర్ జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి, బింగి వైకుంఠం పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, కస్తూరి బిక్షపతిపద్మశాలి సంఘం చేనేత జిల్లా నాయకులు, కాంగ్రెస్ పార్టీచందుపట్ల గ్రామశాఖ అధ్యక్షులు పిట్టల వెంకటేష్, చిన్నం వెంకటేష్, జమ్ముల కుమార్ యూత్ మండల కార్యదర్శి, గుర్రం చిన్న పుల్లయ్య, గుర్రం జనార్దన్, గుర్రం బిక్షపతి, మాజీ వార్డు మెంబర్ గుర్రం శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు పన్నీర్ రాములు, వేముల నరేష్ రెడ్డి, పులి రాజు, చిన్నం రవికుమార్, చిన్నం జగదీష్, దంతూరి సత్తయ్య గౌడ్, పిట్టల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట ప్రభుత్వాసుపత్రి సమస్యలపై సిపిఎం మహాధర్నా






**రామన్నపేట, 18 జూన్ (వార్త వేదిక సూర్య):** రామన్నపేట ప్రభుత్వాసుపత్రిలో నెలకొన్న మౌలిక సమస్యలు పరిష్కరించి, వంద పడకల ఆసుపత్రిగా మార్చి మండల ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లల పెంటయ్య మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక ఆసుపత్రి ముందు 350 మందితో మహాధర్నా నిర్వహించి అనంతరం రోడ్డుపై బైఠాయించి నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ 50 ఏళ్లుగా ప్రజలకు సేవలు అందిస్తూ దినదినాభివృద్ధి కావలసిన ప్రజా వైద్యశాల నేడు శిథిలావస్థకు చేరి కనీస సౌకర్యాలు లేకుండా తిరోగమనం చెంది పేదలకు వైద్యం పెనుబారంగా మారుతుంది అన్నారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన పాలకవర్గాలు ఏరియా ఆసుపత్రిగా మార్చి డాక్టర్ల సంఖ్య పెంచి నూతన భవనం నిర్మిస్తామన్న వాగ్దానం కలగానే మిగిలిపోతుందని పాలకులు మారుతున్న పరిస్థితులు మారుతలేవని ఆవేదన వ్యక్తం చేశారు. దశలవారీగా రాజకీయ పార్టీలు ప్రజలు ఉద్యమిస్తున్న అనేకమార్లు ప్రజా ప్రతినిధులకు అధికారులకు విన్నవించిన పట్టించుకునే నాధుడే కరువయ్యారని ప్రజలే స్వచ్ఛందంగా రోడ్లమీద కొచ్చి నిరసన తెలుపుతున్న పరిస్థితి వచ్చిందని అన్నారు. గైనిక్ డాక్టర్లు అందుబాటులో లేక ప్రసవాల సంఖ్య గరిష్టంగా తగ్గిందని దీనికి గల కారణాలను వైద్యాధికారులు చెప్పాలని డిమాండ్ చేశారు. పరిశుద్యం నిర్వాణ లేక తాగడానికి మంచినీళ్లు, మరుగుదొడ్ల సౌకర్యం, ఆధునిక సాంకేతిక వైద్య పరికరాలు అందుబాటులో రోగులు అనేక అవస్థలు పడుతున్నారని ప్రభుత్వాసుపత్రి పై ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ యంత్రాంగం పర్యవేక్షణ లోపించడం మూలంగానే ఈ పరిస్థితికి కారణమైందని వెంటనే పునరాలచన చేసుకోవాలని అన్నారు. వెంటనే సమస్యలు పరిష్కారం చేయకపోతే మండల వ్యాప్తంగా ప్రజల్ని కదిలించి మండల బంధు నిర్వహించి అన్ని రాజకీయ పార్టీలతో ప్రజలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రజానాట్యమండలి కళాకారులు ఆటపాటలతో ఆకట్టుకున్నారు. ధర్నా అనంతరం ప్రభుత్వ అధికారులు స్పందించకపోవడంతో సిపిఎం శ్రేణులు స్థానిక సుభాష్ సెంటర్లో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలపడం జరిగింది స్థానిక పోలీసులు జోక్యం చేసుకొని సూపరిండెంట్ డాక్టర్ చిన్నా నాయక్ తో చర్చలు జరపగా ధర్నా వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకొని పది రోజుల్లో సూపరిండెంట్ స్థాయిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మనం ఉపేందర్ బల్గూరి అంజయ్య మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనందం కందుల హనుమంతు, కల్లూరి నాగేష్,జంపాల అండాలు, మండల కమిటీ సభ్యులు నాగటి ఉపేందర్ గన్నబోయిన విజయభాస్కర్ గొరిగెసోములు,మీర్ ఖాజా అలీ, భావనలపల్లి బాలరాజు, ఆమనగంటి నాగేష్, బొడిగె రజిత ఎండి రషీద్, గాదె నరేందర్,మైడి గణేష్,వేముల సైదులు, తోలుపునూరి శ్రీనివాస్, శాఖా కార్యదర్శులు మణికుంట్ల లెనిన్ తాళ్లపల్లి జితేందర్ పులిబిక్షం శానగోండ వెంకటేశ్వర్లు కోనూరు మల్లేశం అంబటి మల్లారెడ్డి గన్నెబోయిన శ్రీనివాస్, గుండాల ప్రసాద్,గోగు లింగస్వామి, పావిరాల మత్స్యగిరి, గంగాదేవి మల్లేశం, మాజీ ఎంపిటిసి బడుగు రమేష్,సింగిల్ విండో డైరెక్టర్ కొమ్ము అంజమ్మ, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివకుమార్, డివైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష,కార్యదర్శులు శానగొండ రామచంద్రం,,మెట్టు శ్రవణ్ కుమార్,పుట్టల ఉదయ్ కుమార్, గటపాక శ్రీకృష్ణ,నరేష్, సంపతు తదితరులు పాల్గొన్నారు.

# దళితులను కులం పేరుతో దూషించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

**వ్య.కాసం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ డిమాండ్**





**మోత్కూరు, జూన్ 18 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో కొంపెల్లి గంగయ్య , కొంపెల్లి శ్రీరాములు, కొంపల్లి స్వామి లకు ఉన్నట్టు వంటి వ్యవసాయ భూమి సేద్యం చేసుకుంటుండగా నక్షబాట" కు దళి తుల భూమిని అక్రమించడానికి ప్రయత్నిస్తూ వారిని అసభ్యకరంగా తిట్టడమే కాకుండా కాళ్లు మొక్కించుకున్న అదే గ్రామానికి చెందిన కట్కూరి సత్తిరెడ్డిని మానసికంగా ఇబ్బందులు గురిచేస్తున్న ఉదయ రాజిరెడ్డిని వెంటనే చర్యలు తీసుకోవడమే కాకుండా తక్షణమే వారిని అరెస్ట్ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నాడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘాల ఆధ్వర్యంలో మండలంలోని పాలడుగు గ్రామంలో వారతత్వంగా వచ్చినా భూమిని దళిత కుటుంబాలకు చెందిన కొంపల్లి గంగయ్య, కొంపల్లి శ్రీరాములు, కొంపల్లి స్వామిలకు సుమారు 70 ఏళ్ల క్రితం అప్పటి రాష్ట్ర ప్రభుత్వం సర్వే నెంబర్ 81 లోని నాలుగు ఎకరాలపైగా భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సింహ్మ మాట్లాడుతూ ఈ భూమిలో కబ్జాలో.ఉంటూ అట్టి భూముల్లో అక్రమ ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారని నాటి ప్రభుత్వం కొంపల్లి శ్రీరాములు, గంగయ్య స్వామి తండ్రైన పోషయకు 1996లో రెండు ఎకరాల 32 గంటల భూమికి పట్టా సర్టిఫికెట్ ఇచ్చి పాస్బుక్లు కూడా ఇచ్చారని తెలిపారు. పోశయ్య తన ముగ్గురు కుమారులకు సమాన వాట పంచి ఇచ్చారని, ఆ భూమిని శ్రీరాములు, గంగయ్య ,స్వామి లు అట్టి భూమిని కొంత భాగానికి సేద్యం చేసుకోగా మరికొంత భాగాన్ని పశువుల మేపుకుంటున్నారని తెలిపారు. ఈ భూమి పక్కన లోకసాని ఉదయరాజు రెడ్డి, కట్కూరి సత్తిరెడ్డిల భూమి ఉందని... వారికి నక్ష బాటలు కావాలని వక్రబుద్ధితో నక్ష బాటలను వదిలి దళితులకు ఇచ్చిన భూమిని నుండి దారి కావాలని గత సంవత్సరం నుండి ఇబ్బందులు త్రీవ పెడుతూ అవమాన పరుస్తున్నారని నర్సింహ్మ ఆవేదన వ్యక్తం చేశారు. తమన ఇబ్బందులు పెడుతున్న భూస్వాముల నుండి రక్షణ కల్పించి మా భూమిని కాపాడాలని మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారులకు కొంపల్లి గంగయ్య పలుమార్లు దరఖాస్తు పెట్టుకుని తమ ఆవేదనని చెప్పుకుంటే దళితుడైన గంగయ్య కు సహకరించకపోగా మోత్కూరు రెవెన్యూ అధికారులు గంగయ్య కుటుంబాన్ని బెదిరిస్తూ బాట ఇవ్వాలని ఇబ్బందులు పెట్టడం ఏ రకంగా న్యాయమని ప్రశ్నించారు. ఇటీవల కాలంలో గంగయ్య భూమిలో అగ్రకులాలు చెందిన భూస్వాములు జెసిబి తెచ్చి దున్నుతుంటే అట్టి భూములో దున్నవదని గంగయ్య అన్న అయినటువంటి శ్రీరాములు అగ్రకులాల చెందిన వారిని కాళ్లు. మొక్కిన కనుకరించకపోగా అసభ్యకరంగా కులం పేరుతో వారిని పేరుతో తిట్టిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి, కుల వివక్ష పోరాట సమితి జిల్లా అధ్యక్షులు దుబ్బ లింగం లు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు దాటిన నేటికీ దళితులకు రక్షణ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాలు కాపాడాల్సిన అధికారులు కూడా అగ్రకులాల భూస్వాములకే వంత పాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెంటు భూమి లేక ప్రభుత్వ భూమి ఆధారంగా బ్రతుకుతున్న గంగయ్య కుటుంబానికి అండగా ఉండవలసిన అధికారులు భూస్వాముల పక్షాన ఉంటే ఎట్లా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా గతంలో దత్తప్ప గూడెం గ్రామం నుండి పొలాలకు వెళ్లడానికి ఉన్న పాత నక్షబాట పునరుద్ధరించాలని దళితుల భూములను తీసుకోవాలని చూస్తున్న అధికారులు ప్రతిపాదన న విరమించుకోవాలని, లేకపోతే ఈ నెల 20న దళితులందరినీ సమీకరించి మోత్కూరు తహశీల్దార్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ,వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పిట్టల చంద్రయ్య, రైసంగం మండల కార్యదర్శి గడిపల్లి ప్రభాకర్, బీఎస్పీ జిల్లా నాయకుడు కొంగరి బాలరాజు, బాధితులు కొంపల్లి గంగయ్య, శ్రీరాములు, స్వామి, ముత్తమ్మ గ్రామ ప్రజలు గుంటొజు శేఖర్ , ముత్తయ్య, బుచ్చయ్య, స్వామి, అంజయ్య, ప్రవీణ్ యాదగిరి ఎడ్ల నరేష్, గంటపాక రాం మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.






## ఐటి మంత్రి శ్రీధర్ బాబు, ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్యను కలిగిన శ్రీనివాస్ రావు

**వలిగొండ, 18 జూన్ (వార్త వేదిక సూర్య):** మండల పరిధిలోని టేకులసోమారం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కసుభా శ్రీనివాస్ రావు ఇటీవల తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా ఆయన తెలంగాణ రాష్ట్ర ఐటీ,భారీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబును, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.


## పార్టీ అభివృద్ధికి కృషిచేస్తా..



**వలిగొండ, జూన్ 18 (వార్తా వేదిక సూర్య):** బిజెపి పార్టీ అభివృద్ధికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని లోడే లింగ స్వామీ అన్నారు. మంగళవారం జరిగిన బిజెపి సమావేశంలో ఆయనను మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని, తన ఎన్నికకు సహకరించిన పార్టీ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన అన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే భూభారతి

**వలిగొండ, జూన్ 18 (వార్తావేదిక సూర్య):** రైతులకు ధరణి వల్ల సంభవించిన భూసమస్యలను పరిష్కరించడానికే ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకు వచ్చిందని చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంతో పాటు మండల పరిధిలోని దుప్పెల్లిలో భూభారతి సదస్సు రెవెన్యూ అధికారులు నిర్వహించారు. వలిగొండ భూభారతి సదస్సులో చౌటుప్పల్ ఆర్డీఓ పాల్గొని రైతులు అందజేసిన దారఖాస్తులను పరిశీలించి వారితో మాట్లాడుతూ ధరణిలో ఏర్పడ్డ భూసమస్యలు భూభారతిలో పరిష్కరించుకోవచ్చుని, సదస్సులు పూర్తి ఐన తర్వాత ప్రభుత్వ నిబంధనల ప్రకారం దారకాస్తులను



పరిశీలించి భూసమస్యలు పరిష్కరిస్తామని ఆయన అన్నారు. వలిగొండ సదస్సులో దుప్పెల్లి సదస్సులో దారఖాస్తులు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దశరథ, డిప్యూటీ తహశీల్దార్ పల్లవి, రెవెన్యూ అధికారులు మనోహర్, నాగేష్, కర్ణాకర్ రెడ్డి, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**మోత్కూరు, 18 జూన్ (వార్త వేదిక సూర్య):** ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని పట్టణ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రవణ్ కోరారు. బుధవారం నాడు మున్సిపల్ పరిధిలోని 9వ వార్డులో 100 రోజుల ప్రణాళికలో భాగంగా తడి పొడి, హానికరమైన చెత్తను వేర్వేరు చేసి ఇవ్వాలని, ప్రజలకు అవగాహన



కల్పిస్తూ పారిశుద్ధ కార్మికులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్వైజర్ వీరస్వామి, ఆర్ .పి. మేష్మా, పారిశుద్ధ కార్మికుల సిబ్బంది పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 18/06/2025, బుధవారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 27,74,656/-**

**శ్రీ స్వామి వారికి 930 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 46,500/- |
| ప్రధాన బుకింగ్ | - | 1,18,200/- |
| కైంకర్యములు | - | 10,117/- |
| సుప్రభాతం. | - | 4,800/- |
| బ్రేక్ దర్శనం. | - | 1,21,200/- |
| వ్రతాలు | - | 53,600/- |
| వాహన పూజలు | - | 8,300/- |
| VIP దర్శనం | - | 1,95,000/- |
| ప్రచారశాఖ | - | 41,960/- |
| పాతగుట్ట | - | 24,780/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 2,11,000/- |
| యాదఋషి నిలయం | - | 86,278/- |
| సువర్ణ పుష్పార్చన | - | 69,000/- |
| శివాలయం | - | 5,500/- |
| శాశ్వత పూజలు | - | 15,000/- |
| పుష్కరణి | - | 600/- |
| ప్రసాదవిక్రయం | - | 9,17,380/- |
| లాకర్స్ | - | 280/- |
| అన్నదానం | - | 38,069/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | 7,76,792/- |
| ఇతరములు | - | 30,300/- |



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## తహాశీల్దార్ జ్యోతి ఆత్మీయ సన్మానం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మోత్కూరు, 18 జూన్ (వార్త వేదిక సూర్య): మోత్కూరు మండల తహాశీల్దార్‌గా ఇటీవల బాధ్యతల స్వీకరించి, భూభారతి రెవిన్యూ సదస్సులో భాగంగా బుధవారం నాడు తొలిసారిగా పొడిచేడు గ్రామానికి వచ్చిన తహాశీల్దార్ జ్యోతి"ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు, సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పిలపూడి మధు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దార్ ఎం.ఉపేందర్, ఆర్.ఐ.సుమన్, రెవెన్యూ సిబ్బంది ఇంద్ర కుమార్, ప్రభుదాస్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు వచ్చినప్పుడే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

మోత్కూరు, 18 జూన్ (వార్త వేదిక సూర్య):



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలప్పుడే సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని మోత్కూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి అన్నారు. ఎన్నికల ముందు మహిళలకు లక్ష రూపాయల నగదుతో పాటు తులం బంగారం,, వృద్ధులకు పెన్షన్ రెట్టింపులు ఇలా అనేక హామీలతో ప్రజలు మాయమాటలు చెప్పి గెలిచిన తర్వాత హామీలను పూర్తిగా మర్చిపోయారని. అన్నారు. ఇచ్చిన హామీలను ప్రజలు తిరుగుబాటు చేస్తారని భయంతో ప్రజలను తప్పుదోవ పట్టించడానికి గత ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని దానిపై కార్ రేసింగ్ అంటూ తమ నోటీసులు తమ నేతలకు నోటీసులు ఇస్తూ రాక్షసనందం పొందుతున్న ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని బుధవారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో హెచ్చరించారు..

## హంస కలెక్షన్ షాపింగ్ మాల్ ప్రారంభించిన మాజీ మున్సిపల్ చైర్మెన్

మోత్కూరు, 18 జూన్ (వార్త వేదిక సూర్య): మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బుధవారం నాడు నూతనంగా ఏర్పాటు చేసిన హంస కలెక్షన్ షాపింగ్ మాల్ (వస్త్రాలయం) షాప్‌ను మాజీ మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత, లక్ష్మీనర్సింహ్మా రెడ్డి ప్రారంభించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ



ప్రజలకు నాణ్యమైన వస్తువులు అందించే ప్రజల మన్ననలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చింతల వరలక్ష్మి భాస్కర్ రెడ్డి ప్రొపైటర్ మహ్మద్ అజ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరిలో అవకతవకలు

### ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంపై అధికారుల నిర్లక్ష్యం

### బిజెపి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్

యాదాద్రి భువనగిరి, 18 జూన్ (వార్త వేదిక సూర్య): ఇందిరమ్మ ఇండ్ల మంజూరీలో అవకతవకలు జరుగుతున్నాయని, బిజెపి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ జిల్లా కలెక్టర్ హనుమంతరావుకి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. అసలైన నిరుపేదలకు ఇండ్లు రావడంలేదని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాన్ని ప్రచారం చేయాల్సిన అధికారులే పట్టించుకోవడం లేదని కలెక్టర్కు వివరించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా




లబ్ధిదారులకు వస్తున్న వాటాను తెలియజేయాలని, ఇండ్ల మంజూరి పత్రాలపై ప్రధానమంత్రి ఫోటో ముద్రించాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం 50 వేల రుణం తీసుకున్న వారికి రుణమాఫీ కాలేదని బిజెపి నేత తెలిపారు. రుణమాఫీకి రేషన్ కార్డు లింక్ పెట్టి కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, BJP నాయకులు మెంబర్, వంగేటి విజయ్ భాస్కర్ రెడ్డి, ఏలే చంద్ర శేఖర్, పన్నల చంద్ర శేఖర్, వైజయంతి, ఉమ శంకర్ రావు,పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం, డి ఎల్ ఎన్ గౌడ్ , పట్నం కపిల్, దయ్యాలు కుమార్, మంగు నరసింహారావు, రాళ్లబండి కృష్ణ చారి, ఉడుత భాస్కర్, వాస నర్సింగ్ తుమ్మల నాగేష్, రావుల సంతు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కలెక్టర్‌కు వినతి

మోత్కూరు: జూన్ 18 (వార్తా వేదిక సూర్య): మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన శివరాత్రి లక్ష్మమ్మ (బక్కమ్మ) ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని బుధవారం నాడు కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు కు వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా ఆమె మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ తమ అత్తమామల సంపాదించిన పురాతన ఇల్లు గత ఏడాది వరకు ఉండేదన్నారు ,ఆ ఇల్లు శిథిలావస్థకు చేరుకుందని గత ఏడాది మున్సిపల్ అధికారులు తమ ఇల్లు కూల్చాలని నోటీసులు ఇచ్చారని,ఈ క్రమంలోనే తన ఇల్లు సగభాగం కూలిపోయింధన్నారు. తమకు నోటీస్ ఇచ్చే క్రమంలో ప్రభుత్వం ప్రవేశ పెట్టే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని మున్సిపల్





అధికారులు చెప్పారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజా పాలన" లో భాగంగా కూడా దరఖాస్తులు చేశానని ఇటీవల మా గ్రామంలో నిరుపేదలు కాకుండా.. ఇల్లు ఉన్నవాళ్లకే ఇందిరమ్మ ఇండ్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ సగభాగం ఇల్లు కూలిన ఇంటిలోనే నివసిస్తున్నానని అన్నారు.

నిరుపేద కుటుంబానికి చెందిన తనకు ఇద్దరు కుమార్తెలని తన భర్త అనారోగ్యంతో మూడేళ్ల క్రితం మరణించారన్నారు ప్రస్తుతం వానాకాలం సీజన్ అయినందున ఈ ఇంటిలో నివసించలేని పరిస్థితిలో ఉన్నామని, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కలెక్టర్ హనుమంతరావు ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించి ఇల్లు మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని భరోసా ఇచ్చినట్లు లక్ష్మమ్మ తెలిపారు.

# ఆసిఫ్ నహర్ కాల్వ కట్టను ముందస్తు మరమ్మత్తు చేయాలి: సిపిఎం

రామన్నపేట, 18 జూన్ (వార్త వేదిక సూర్య): మునిపంపుల గ్రామ పరిధిలో ఆసిఫ్ నహర్ కాలువ(రాచకాల్వ) శిథిలావస్థకు చేరి అధిక వర్షాలు వస్తే తెగిపోయే ప్రమాదం ఉందని కట్టను వెంటనే మరమ్మత్తులు చేసి పరిష్కృతంగా పేరుకుపోయిన కంపచెట్లను తొలగించి ముందస్తు చర్యలు చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం డిమాండ్ చేశారు. మునిపంపుల సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం తహసిల్దార్ లాల్ బహుదూర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 100 సంవత్సరాల క్రితం నిర్మించిన ఆసిఫ్ నగర్ కాలువ కట్ట పూర్తిగా శిథిలావస్థకు చేరి భారీ వర్షాలు వచ్చినప్పుడు నీటి సామర్థ్యం పెరిగి కట్టమీద పొంగిపోవడంతో సమీపంలో ఉన్న దళిత కాలనీ బిక్కుబిక్కుమంటూ



కాలమెల్ల తీయాల్సి వస్తుంది అన్నారు. ఈ సంవత్సరం అధిక వర్షాలు ఉన్నాయని వాతావరణ సూచనలు దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యలు చేపట్టి ప్రమాదాన్ని అరికట్టాలని అన్నారు. కట్టపై విపరీతంగా పేరుకుపోయి రైతులకు వ్యవసాయ కూలీలకు గీత కార్మికులకు రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్న కంపచెట్లను ఉపాధి హామీ పథకం ద్వారా తొలగించి సమస్య పరిష్కరించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యురాలు జంపాల అండాలు మండల కమిటీ సభ్యులు తొలుపునూరి శ్రీనివాస్ శాఖ కార్యదర్శి తాళ్లపల్లి జితేందర్, పావురాల మచ్చ గిరి,నాయకులు జోగుల శ్రీనివాస్, జంపాల ఉమాపతి,బూడిద బిక్షం,గంటపాక శివకుమార్, అప్పం సురేందర్ సిరిశాల యాదగిరి జోగుల సాయికుమార్ కనుకుంట్ల ఉపేందర్, తుర్కపల్లి నరేష్,జంపాల మహేష్,ఎడ్ల ధనమ్మ,బొడ్డుపల్లి సంధ్య, నోముల మంగమ్మ, గంటపాక అశ్విని,గంప పద్మ,మమతా, షఫీ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న అయిలయ్యపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించం...

**- మార్కెట్ కమిటీ చైర్మెన్ విమల వెంకటేశ్వర్లు గౌడ్**

మోత్కూరు,18 జూన్ (వార్త వేదిక సూర్య): ప్రతినిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ఆలేరు నియోజవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్యపై కొంతమంది రాజకీయ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వారి ఆటలు ఇక కొనసాగనీవ్వమని మోత్కూరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నూనెముంతల విమల, వెంకటేశ్వర్లు గౌడ్ హెచ్చరించారు. బుధవారంనాడు ఆమె స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏకైక బీసీ ఎమ్మెల్యేగా అయిలయ్య అభివృద్ధి వైపు రాణిస్తూ, నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ సేవే లక్ష్యంగా పనిచేస్తున్న అయిలయ్య ఇంట్లో అద్దెకు అంటూ కుటుంబ కలహాలతో ఉరి వేసుకొని. మరణించిన



గంధమల్ల రవి మృతికి అయిలయ్య"కు ఏం సంబంధం అని ప్రశ్నించారు. రవి మృతి ఆసరాగా ఎమ్మెల్యేపై కొన్ని రాజకీయాలు పార్టీలు రాజకీయాలు చేసి తప్పుడు ప్రచారాలు చేసి పబ్బం గడుపుకోవాలని ప్రయత్నిస్తున్నారని వాటిని ఆలేరు ప్రజలు ఏమాత్రం క్షమించరన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని తపనతో ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని తుర్కపల్లి మండల పరిధిలో సభ ఏర్పాటు చేసి, గంధమల్ల రిజర్వాయర్ ఏడాదిలో పూర్తి చేయిస్తామని , యాదగిరిగుట్టలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయిస్తామని హామీ తీసుకున్నట్లు తెలిపారు. నియోజక వర్గంలో అర్హులైన పేదలకు ఇండ్లు మంజూరు చేయించి, నిరుపేదలకు రేషన్ కార్డులు అందిస్తూ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ రిలీఫ్‌ఫండ్ త్వరత్వరిగా అందజేస్తున్నారని విమల, వెంకటేశ్వర్లు తెలిపారు. కులాల అతీతంగా అన్ని వర్గాల పేదల కోసం శ్రమిస్తున్న అయిలయ్యపై అవాకులు, చెవాకులు పేలితే సహించేది లేదన్నారు.

## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే భూభారతి రెవెన్యూ సదస్సులు

మోత్కూరు, 18 జూన్ (వార్త వేదిక సూర్య): భూసమస్యలు శాశ్వత పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి రెవిన్యూ సదస్సులు నిర్వహించిందని తహాశీల్దార్ పి.జ్యోతి చెప్పారు. బుధవారం నాడు మండలంలోని పొడిచేడు గ్రామంలో భూభారతి రెవిన్యూ సదస్సును నిర్వహించారు. ఈనెల 3న ప్రారంభమైన భూభారతి రెవెన్యూ సదస్సులు నేటితో ముగింపు అయ్యిందని... రైతులు ఇచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహాశీల్దార్ ఎం. ఉపేందర్. ఆర్.ఐ. లు జె.సుమన్, శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్లు ఇంద్ర కుమార్, ప్రభుదాస్, రికార్డు అసిస్టెంట్లు



దాసరి వీరన్న, బుంగ చరణ్ రాజ్, మౌనిక, స్వామి, నర్సింహ్మ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## 108 ప్రసవం తల్లి బిడ్డలు క్షేమం

మోత్కూరు, జూన్ 18(గుండాల): యాదాద్రి జిల్లా గుండాల మండలం పాచిల్ల గ్రామానికి చెందిన గర్భిణీ స్త్రీ తూణం అర్చన (22 ) రెండో కాన్పు పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో 108 అంబులెన్స్ సంప్రదించగా మోత్కూరు నుండి అంబులెన్స్ తీసుకొని జనగాం మాతా శిశు కేంద్రానికి తరలివగా మార్గమధ్యలో నొప్పులు ఎక్కువై దేవరుప్పుల మండలం సింగరాజు పల్లి గ్రామం వద్ద రాగానే నార్మల్ డెలివరీ 108 సిబ్బంది సహాయంతో పండంటి పాపకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ క్షేమ గా ఉన్నారని మెరుగైన వైద్య చికిత్స కొరకు జనగాంలోని మాతా శిశు కేంద్రానికి తరలించినట్లు ఈఎంటి రంజిత్, పైలట్ ప్రశాంత్ తెలిపారు. సురక్షితంగా వైద్యం అందించిన 108 సిబ్బందిని కుటుంబ సభ్యులు, పలువురు అభినందించారు.



# మండల కేంద్రంలో సొంత ప్రభుత్వ కార్యాలయాల భవనాలను వెంటనే నిర్మించాలి

**అర్హులైన పేదలకు షరతులు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు , పెన్షన్లు మంజూరు చేయాలి..**

**సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు**

మోటకొండూరు/వార్తా వేధిక సూర్య: 2016 లో నూతనంగా ఏర్పడిన మోటకొండూర్ మండల కేంద్రానికి నేటికీ సొంత ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించలేకపోవడం విచారకరమని వెంటనే సొంత భవనాలు నిర్మించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బుధవారం రోజున భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మోటకొండూర్ మండల పార్టీ 4వ మహాసభ మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో జరిగింది. ముందుగా మూటకొండూరు చౌరస్తా అంబేద్కర్ విగ్రహం నుండి ఫంక్షను వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు అనంతరం మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన






సిపిఐ జెండాను సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రేగు సిద్దయ్య ఆవిష్కరించారు.ప్రజానాట్య మండలి కళాకారులు పాడిన విప్లవ గేయాలు అందర్నీ అలరించాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఈ దేశంలో ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ప్రజా సమస్యలే ఎజెండగా తీసుకొని రాజులేని పోరాటాలు నిర్వహిస్తున్న చరిత్ర సిపిఐ పార్టీకే ఉందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటుపరం చేస్తు దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే ప్రయత్నాలు చేస్తుందని ఆయన ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. ఈ మహాసభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు యానాల దామోదర్ రెడ్డి బోలగాని సత్యనారాయణ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లెం కృష్ణ, బండి జంగమ్మ, చెక్క వెంకటేష్, ఎండీ ఇమ్రాన్, రైతు సంఘం జిల్లా నాయకులు జక్క దయాకర్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం. తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి మహిళ సమస్యల పరిష్కారం కోసం కృషి

**- రాష్ట్ర అధ్యక్షురాలు గుంటుక రూప**

భూదాన్ పోచంపల్లి జూన్ 18, (వార్త వేదిక సూర్య): పద్మశాలి మహిళా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలంగాణ ప్రాంత పద్మశాలి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు గుంటుక రూప అన్నారు. బుధవారం భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో పద్మశాలి మహాజన సంఘం భవనంలో మహాజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా విభాగం సర్వసభ్య సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు . పద్మశాలి మహిళా సంక్షేమం అభ్యున్నతి కోసం పాటుపడతానని అన్నారు. మహిళా విభాగం రాష్ట్ర కమిటీ సభ్యులుగా మెరుగు శశికళ, కర్నాటి అంజమ్మ లకు ఆమె నియామక పత్రం అందజేశారు. అనంతరం



పట్టణ కమిటీని ఏకగ్రీవ ఎన్నుకున్నారు. పట్టణ మహిళ విభాగం అధ్యక్షురాలుగా భోగ భానుమతి, ఉపాధ్యక్షులుగా గుర్రం హేమలత, ప్రధాన కార్యదర్శిగా భారత కల్పన, కార్యవర్గ సభ్యులుగా అప్పం చందన , గుండు రాజేశ్వరి, నీలమ్మ, వేముల భ్రమరాంబ, గోలి యాదమ్మ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు , పోచంపల్లి బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ , మహాజన సంఘం ఉపాధ్యక్షుడు భోగ నరసింహ, అంక మురళి, సంఘ సభ్యులు కడవేరు చంద్రమౌళి, గంజి అంజయ్య , తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి మా దూ రి శశికళ , ఉపాధ్యక్షులు ఆడెపు శాంతి, కొండ స్వరూప , కోట్ల స్వప్నరాజ్, కోశాధికారి నోముల రేఖ తదితరులు పాల్గొన్నారు.






## చిన్నారులను ఆశీర్వదించిన దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్

దేవరకొండ, 18 జూన్ (వార్త వేదిక సూర్య): దేవరకొండ యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ ఆశీర్వదించారు.

## జంతు సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉంది

### స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్

నల్లగొండ,18 జూన్ (వార్త వేదిక సూర్య): జంతు సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన "జంతువుల పై క్రూరత్వ నివారణ" జిల్లా స్థాయి సమావేశంలో ఆయన



మాట్లాడుతూ.. జంతు సంరక్షణకు జంతు హింస నివారణ కమిటీ ద్వారా సొసైటీలను ఏర్పాటు చేయాలని, మున్సిపాలిటీలలోని స్లాటర్ హౌస్ లను నిరంతరం తనిఖీ చేయా లని, ముఖ్యంగా జంతువుల రవాణా సమయంలో అనుమతి ఉందో లేదో తనిఖీ చేయాలని, జంతువులకు హాని కలిగించే విధంగా ఎవరు ప్రవర్తించకూడదని ,ఒకవేళ ఎవరైనా ప్రవర్తిస్తే రాజ్యాంగ ప్రకారం శిక్షార్హులని తెలిపారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో కుక్కల సంతతిని తగ్గించేందుకు ఆడ కుక్కలకు టీకాలు వేయాలని, జంతువులకు కావాల్సిన ఆహారం ,మంచినీటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని, గోశాల నిర్వాహకులు జంతువుల సంరక్షణ బాధ్యతలను చేపట్టాలని, పక్షులకు తాగునీటిని ఏర్పాటు చేయాలని, వాటి ఆవాసాలైన వృక్షాలను ఎట్టి పరిస్థితులలో నరకవద్దని, అలాగే పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా రోగనిరోధక టీకాలు ఇప్పించాలని, వీది కుక్కలను చంపకూడదని ,ఇతర ప్రాంతాలకు తరలించాలని, జంతు హింస చట్టరీత్యా నేరమని చెప్పారు. అడిషనల్ ఎస్పీ రమేష్, జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జి వి రమేష్ ,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఇతర అధికారులు మాట్లాడుతూ.. జంతు సంరక్షణకై తీసుకోవాల్సిన చర్యలను తెలియజేశారు.

## శరీరం, మనసు క్రోడీకరించడమే యోగ

### ఆయుష్ డిపార్ట్మెంట్ హోమియో డాక్టర్ తయ్యాబా కౌసర్

నల్లగొండ,18 జూన్ (వార్త వేదిక సూర్య): శరీరం మనసు క్రోడీకరించడమే యోగ అని ఆయుష్ డిపార్ట్మెంట్ హోమియో డాక్టర్ తయ్యాబా కౌసర్ అన్నారు. బుధవారం ఎస్ఎల్బీసీ లోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో యోగ మాస ఉత్సవాల సందర్భంగా విద్యార్థులకు యోగా శిక్షణ కార్యక్రమనికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. దైనందిన జీవితంలో ప్రతిరోజు ఒక గంట ఆరోగ్యానికి కేటాయించాలని, అందుకోసం



యోగ ఎంతోగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఆహార నియమాలు శారీరిక వ్యాయామం ద్వారా రోగాల భారీ నుండి దూరంగా ఉండవచ్చని అన్నారు. ఈ సందర్భంగా యోగ గురుజీలు కె. భజరంగ్ ప్రసాద్, సింగం ప్రవీణ్, వైష్ణవి, కోమల యోగ శిక్షణను ఇచ్చారు కార్యక్రమంలో మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్ ఎస్ వేణుగోపాల్, , టీచర్లు కృష్ణ సంజయ్, వరలక్ష్మి జ్యోతి పద్మ,నిశాత్, స్టాఫ్ నర్స్ రాము తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి

దేవరకొండ, జూన్ 18(వార్త వేదిక సూర్య):
దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండలం అంగోతు తండాలో బుధవారం దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ



దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి గారు ఇళ్ల నిర్మాణాల పనులు ప్రారంభించారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణ పనులు ఆలస్యం వహించకుండా వెంటనే నిర్మాణాలు పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలరాజు రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ రామావత్ జగన్ నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుక్య నాయక్,కొండమల్లేపల్లి మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్,యేకుల సురేష్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంగ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులకు అన్ని విధాలుగా ఆదుకుంటాం...

### - ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ, 18 జూన్ (వార్త వేదిక సూర్య): దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏకేబిఆర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు భూనిర్వాసితులకు, పెండ్లిపాకల ఓపెన్ కెనాల్ భూ నిర్వాసితులకు ప్రభుత్వం నుంచి మంజూరు అయిన నష్టపరిహారం చెక్కులను లబ్ధిదారులకు అధికారులతో కలిసి పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఏ కే బి ఆర్ ప్రాజెక్టు, ఏఎంఆర్ ఎస్ఎల్బిసి కెనాల్ ద్వారా భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం నుంచి మంజూరు అయిన నష్టపరిహారం చెక్కులను అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. గుడిపల్లి మండలంలోని చిలకమర్రి గ్రామానికి చెందిన రైతులు ఏ కే బి ఆర్ ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన 12మందికి గాను 68లక్షల రూపాయల విలువ గల నష్టపరిహారం చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.

అదేవిధంగా పిఏపల్లి మండలంలోని బాలాజీ నగర్ గ్రామానికి చెందిన రైతులు ఏ ఎం ఆర్ ఎస్ ఎల్ బి సి కెనాల్ ద్వారా భూములు కోల్పోయిన 45 మందికి గాను 11.6 కోట్ల రూపాయల విలువ గల నష్టపరిహారం చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.



ఈ ప్రాజెక్టు పూర్తి అయితే పిఏపల్లి, గుడిపల్లి మండలం సస్య శ్యామలం అవుతాయని తెలిపారు.రైతుల కళ్లల్లో ఆనందం చూసేందుకే ఈ ప్రాజెక్టు చేపట్టామన్నారు.

భవిష్యత్ తరాలకు ఈ ప్రాజెక్టు మార్గదర్శకంగా నిలుస్తుందని వెల్లడించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటకు ప్రభుత్వం కట్టుబడి ఉందని,మీ ప్రతి కష్టాన్ని నా కష్టంగా భావించడం జరుగు తుందని,10 సంవత్సరాలు ఏ కె బి ఆర్ ప్రాజెక్టు, ఎస్ ఎల్ బి సి కెనాల్ భూనిర్వాసితుల గురించి పట్టించుకోని బిఆర్ఎస్ నాయకులు పని పట్టుకుని మాపైన బురద జల్లే ప్రయత్నం చేయడం జరుగుతుందని, ప్రజలు వాళ్ళ మాటలపై అప్రమత్తంగా ఉండాలని,నన్ను ఈ స్థాయిలో నిలబెట్టిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటానని, మీ ప్రతి కష్టం ముందు నేను నిలబడి ఉంటానని,ఎవరికి ఎటువంటి అవసరం ఉన్న నన్ను నేరుగా కలవవచ్చని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.

చిలకమర్రి,బాలాజీ నగర్ గ్రామానికి చెందిన 57 కుటుంబాలకు ప్రభుత్వం నుండి మంజూరు అయినా పరిహారం చెక్కులను పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని,పరిహారం అందని వారు ఎటువంటి బాధ పడాల్సిన అవసరం లేదనీ మిగిలిన వారికి కూడా త్వరలోనే పరిహారం అదే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, ఆర్డీవో రమణా రెడ్డి, ఈ ఈ డివిజన్ -5 కేతావత్ నెహ్రూ నాయక్, ఏ కే బి ఆర్ డివిజన్ -4 డి ఈ నాగయ్య, రమేష్, ఏఈ లు, ప్రజా ప్రతినిధులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు,మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు,యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, భూ నిర్వాసితులకు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నల్గొండలో ఫుడ్‌సేఫ్టీ అధికారుల తనిఖీలు

నల్గొండ, 18 జూన్ (వార్త వేదిక సూర్య): ఆహార పరిరక్షణ మరియు ప్రమాణాల ప్రాముఖ్యతను ప్రజల్లో పెంపొందించాలనే లక్ష్యంతో, యాదాద్రి జోన్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి. జ్యోతిర్మయి ఆదేశాల మేరకు, నల్గొండ ఫుడ్ సేఫ్టీ అధికారి ఎన్. శివ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ రోడ్ (ఎస్పీ కార్యాలయం నుండి బైపాస్ వరకు) మార్గంలో ఉన్న 13 ఆహార వ్యాపార స్థావరాలపై టీ పొడి మరియు పాల నాణ్యత ప్రమాణాల నిర్ధారణ పరీక్షల ప్రత్యేక తనిఖీ డ్రైవ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో హోటళ్లు, టీ స్టాల్స్, కాఫీ షాపులు వంటి ఆహార విక్రయ కేంద్రాల్లో నమూనాలు సేకరించారు. డ్రైవ్‌లో ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ (ఎఫ్ ఎస్ డబ్ల్యు) మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌ను ఉపయోగించి తక్షణ పరీక్షలు నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో రాఘవేంద్ర భవన్, ప్రసాద్ ఉడిపి హోటల్, నందిని కిచెన్, రాజస్థాన్ టీ స్టాల్, చార్మినార్ కేఫ్, బెల్లం టీ, టీ టైమ్, అఫీజ్ పాన్ షాప్, జాగరి అడ్డా సహా పలువురు రోడ్డు పక్కన ఉన్న చిన్న చిన్న టీ స్టాళ్లను పరిశీలించారు. వాటిలో నుండి సేకరించిన టీ పొడి మరియు పాల నమూనాలను మొబైల్ ల్యాబ్‌లోనే వెంటనే పరీక్షించారు.

తనిఖీల్లో గుర్తించబడిన అంశాలు:
టీ పౌడర్‌కు ఫిల్టర్ పేపర్ స్పాట్ టెస్ట్ నిర్వహించగా, కొన్ని నమూనాల్లో ఆహార పరిరక్షణ ప్రమాణాల లోపాలు ఉన్నట్లు గుర్తించారు. వాటిని వెంటనే స్వాధీనం చేసుకుని వ్యాపారస్థుల



సమక్షంలో ధ్వంసం చేశారు. దీనిపై సంబంధిత వ్యాపారస్థులను విచారించగా అవగాహనా లోపంతో వాడుతున్నట్లు గుర్తించి, వారికీ నోటీసులు జారీ చేసి, కల్తీ పదార్థాల వాడకంపై అవగాహన కల్పించారు. ఆహార పరిరక్షణ ప్రమాణాలను నిర్లక్ష్యం చేస్తే ప్రజల ఆరోగ్యానికి హానికలిగె ప్రమాదం ఉన్నదని అధికారులు హెచ్చరించారు. దీర్ఘకాలిక వినియోగం వల్ల క్యాన్సర్ వంటి వ్యాధులకు దారితీయవచ్చని ప్రజలకు వివరించారు. పాలను మిల్కోస్కాన్ పరికరంతో పరీక్షించగా, కొన్ని నమూనాలు సబ్‌స్టాండర్డ్‌గా (నాణ్యత ప్రమాణాల లోపంగా) ఉన్నట్లు తేలింది. వాటిని వెంటనే వినియోగం నుండి తొలగించి ధ్వంసం చేయించడంతో పాటు, బాధ్యులకు సూచనలు మరియు నోటీసులు అందించారు. జిల్లా ఆహార పరిరక్షణ విభాగం, కల్తీ ఆహార పదార్థాలు ప్రజారోగ్యానికి ముప్పుగా మారే అవకాశం ఉండటంతో,





వ్యాపారులు నిబంధనలు పాటించాలని అవగాహనా కల్పించారు. ప్రజలు కూడా అనుమానాస్పదమైన ఆహార ఉత్పత్తులపై జిల్లా ఆహార పరిరక్షణ శాఖకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆహార పరిరక్షణను బలోపేతం చేయడం కోసం జిల్లాలో ఈ తరహా డ్రైవ్‌లు కొనసాగుతాయని యాదాద్రి జోన్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి. జ్యోతిర్మయి తెలిపారు. ఈ తనిఖీలలో ఎన్. శివ శంకర్ రెడ్డి – ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్, ఎం. వెంకటపతి – ల్యాబ్ టెక్నీషియన్, రమేష్ – శాంపుల్ అసిస్టెంట్, ఏ. మహేశ్ – డ్రైవర్ కం సాయసిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అరిగోస పడుతున్నరు

### - నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నల్లగొండ,18 జూన్ (వార్త వేదిక సూర్య):
నల్లగొండ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రెస్ మీట్ నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అరిగోస పడుతున్నారన్నారు, అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఒక్క ప్రాజెక్టుకు ఇటుక పేర్చింది లేదు, ఒక్క కొత్త పథకం అమలు చేసింది లేదనీ మండిపడ్డారు, రేవంత్ రెడ్డి కుర్చీ ఎక్కిన రోజు నుండి ఏడాదిన్నరలోనే ఏకంగా రూ. 1,79,941 కోట్లు అప్పు చేసిన కాంగ్రెస్ సర్కార్ అని ఆరోపించారు, రైతుబంధు అంటే మొట్టమొదటగా గుర్తొచ్చేది కేసీఆర్ గారే, మేనిఫెస్టోలో పెట్టకుండా రైతుబంధు ఇచ్చిన ఘనత కేసీఆర్ గారికే దక్కుతుందనీ తెలిపారు, నాట్లకు నాట్లకు మధ్య రైతుకు పెట్టుబడి సాయం అందించిన రైతుబంధు కేసీఆర్ గారిదని, ఓట్లకు ఓట్లకు మధ్య ఇస్తున్న రైతు ద్రోహి రేవంత్ రెడ్డి విమర్శించారు, ఇప్పటి వరకు కాంగ్రెస్ సర్కార్ రైతులకు బాకీ పడ్డ మొత్తం రూ.28,400 కోట్లనీ తెలిపారు, 4 ఎకరాల రైతుకు లక్ష బాకీ పడ్డ కాంగ్రెస్ సర్కార్ అని అన్నారు.

### కేసీఆర్‌పై కాళేశ్వరం విచారణ కాంగ్రెస్ సర్కార్ కుట్ర

కాళేశ్వరం ప్రాజెక్టుతో కరువు నేలలో జలసిరులు పారించిన నాయకుడు కేసీఆర్, ఉమ్మడి పాలకుల చేతుల్లో ఎడారైన తెలంగాణ నేల కోసం, తెచ్చుకున్న తెలంగాణలో ఎట్టైనా నీళ్లు పారాలన్న తండ్లాటకు సజీవ సాక్ష్యం కాళేశ్వరం అని అన్నారు, కాళేశ్వరంతో రైతుల కన్నీళ్లు తుడిచిన కేసీఆర్ గారిపై కుట్ర లు చేసింది కాంగ్రెస్ సర్కార్ అని మండిపడ్డారు, కాళేశ్వరం ప్రాజెక్టు ఎంత మహత్తర మైనదో, తెలంగాణ ఎట్లా సస్యశ్యామలమైనదో జాతీయ, అంతర్జాతీయ సంస్థలు, ప్రజాక్షేత్రంలోని విశిష్ట వ్యక్తులు పలుమార్లు కీర్తించాయని ఆయన గుర్తు చేశారు, కాళేశ్వరం వివరాలన్నీ పబ్లిక్ డొమైన్‌లో ఉన్నాయని, దానికి క్యాబినెట్ ఆమోదం ఉన్నదని ఘోష్ కమిషన్ ముందు నాటి ఆర్థిక మంత్రి, ఇప్పటి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కుండబద్దలు కొట్టారన్నారు, హరీశ్‌రావు సాధికారికంగా,గణాంక సహితంగా, డాక్యుమెంట్ యుతంగా కమిషన్ ముందు ఉంచారనీ ఆయన తెలిపారు..

### కాంగ్రెస్ సర్కార్‌ను నిలదీస్తున్నందుకే కేటీఆర్‌పై అక్రమ కేసులు

కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అవినీతి అక్రమాలపై ఎప్పటికప్పుడు ప్రజాక్షేత్రంలో నిలదీస్తున్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై అక్రమ కేసులు విచారణలు బాణాయిస్తున్నారని అన్నారు, దొంగ పెట్టుబడులతో కాంగ్రెస్ దొంగల ఘరానా మోసాలకు పాల్పడుతుందని, ఊరు పేరు లేని కంపెనీలతో కోట్లలో పెట్టుబడులు అంటూ సెల్ఫ్ డబ్బా అని విమర్శించారు, నాడు కేసీఆర్ పాలనలో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ కి ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన ఘనత కేటీఆర్ ది, ఫార్ములా–ఈ రేస్ దేశంలో తొలిసారి



హైదరాబాద్‌లో నిర్వహించి తెలంగాణ ఖ్యాతిని, హైదరాబాద్ సామర్థ్యాన్ని అంతర్జాతీయ స్థాయిలో ఈ పోటీలు చాటిచెప్పాయని తెలిపారు, ఎలక్ట్రిక్ వాహన కంపెనీలు తెలంగాణ వైపు చూశాయి. రూ.760 కోట్ల వరకు పెట్టుబడులు వచ్చాయన్నారు, పూర్తి పారదర్శకతతో నిర్వహించిన ఈ పోటీల్లో కోడిగుడ్డుపై ఈకలు పీకుతున్నది కాంగ్రెస్ సర్కార్ అని మండిపడ్డారు, అకౌంట్ నుంచి అకౌంట్‌కు బదిలీ అయిన డబ్బుల్లోనూ అక్రమాలు జరిగాయంటూ బురద చల్లుతున్నదనీ, ప్రోసీజరల్ లోపమే తప్ప అవినీతి ఏమీ లేదని కాంగ్రెస్ మంత్రులే చెప్తున్నారు. అయినా అవినీతి నిరోధకశాఖను విచారణకు దింపిందని అన్నారు, తప్పుడు కేసులే రేవంత్ రెడ్డి ఫార్ములా అని ఇప్పటికే కేటీఆర్ గారిపై 14, హరీశ్ రావు పై 7, కాళేశ్వరం కమిషన్‌తో వేధింపులకు గురి చేస్తుందని అన్నారు, అందాల పోటీలతో తెలంగాణ పరువు అభాసుపాలయిన నో ఎంక్వైరీ, నో కేస్, అందాల పోటీలతో పెట్టుబడులు ఇబ్బడిముబ్బడిగా వస్తాయంటూ రేవంత్ సర్కార్ ఊదరగొట్టిందనీ పాలన పక్కనబెట్టి మరీ సీఎం, మంత్రులు అందాల భామల చుట్టూ తిరిగారు, మిస్‌వరల్డ్ పోటీలతో రాష్ట్రానికి పైసా పెట్టుబడి రాలేదనీ పైగా తనను వేధింపులకు గురిచేశారంటూ మిస్ ఇంగ్లండ్ మిల్లా మ్యాగీ తీవ్ర ఆరోపణలు చేయడంతో అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర పరువుపోయిందనీ ఆగ్రహం వ్యక్తం చేశారు, రేవంత్ రెడ్డి 'చీప్' మినిస్టర్ లాగానే వ్యవహరిస్తున్నాడని రాష్ట్ర ప్రజలు అనుకుంటు న్నారు, ఫోన్ ట్యాపింగ్ పేరిట పీసీసీ అధ్యక్షుడు చేసిన అసత్య ఆరోపణలకు కేటీఆర్ నిన్ననే నోటీసులు పంపారు, అధికారంలోకి వచ్చిన నాటి నుంచి హామీలు అమలు చేయడం చేతకాని కాంగ్రెస్ సర్కారు తన చేతకానితనాన్ని కప్పిపుచ్చేందుకు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తెరపైకి తెచ్చి రాద్ధాంతం చేస్తోందని దుయ్యబట్టారు, ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా కేటీఆర్ పై, తమ పార్టీ నేతలపై ఇంతటి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటనీ, ఆరు గ్యారెంటీలను, 420 హామీలను పూర్తిగా గాలికొదిలేసి ఇలాంటి దిక్కుమాలిన చర్యలకు పాల్పడితే సహించే ప్రసక్తే లేదనీ, అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అత్యంత అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నేతలకు ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదనీ ఆయన హెచ్చరించారు.

స్థానిక ఎన్నికల్లో ప్రజల్ని తప్పుదోవ పట్టించాలనే దురుద్దేశంతోనే మరోసారి ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తెరపైకి తెచ్చారు తప్ప, ఈ లొట్టపీసు కేసుతో ఒరిగేదేమీ లేదనీ, రాష్ట్రాన్ని నడిపించే సత్తా, సామర్థ్యం లేకపోవడంతోనే ఇలాంటి అటెన్షన్ డైవర్షన్ కుట్రలతో కాలం వెల్లదీసే ప్రయత్నం చేస్తున్నారనీ తీవ్ర విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, నార్కట్ పల్లి రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు యానాల అశోక్ రెడ్డి, రామన్నపేట వలిగొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, పామనగుండ్ల మాజీ సర్పంచ్ వడ్డే సైదిరెడ్డి, నాయకులు కొండ సైదులు, దుబ్బాక శ్రీధర్, సత్యనారాయణ, వంటల చేతన్ కుమార్, పక్కిరు సత్తిరెడ్డి, నడింపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నదే ప్రజా ప్రభుత్వం ఉద్దేశ్యం...

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది.

### ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ, 18 జూన్ (వార్త వేదిక సూర్య): దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండలం కొలముంతల్ పహాడ్ రైతు వేదిక సమీపంలో నూతనంగా నిర్మించిన కేజీబీవి పాఠశాల భవనాన్ని ప్రారంభించి, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్,యూనిఫాం పంపిణీ దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలకు వెలుగులు ప్రసాదించే విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసి పేద, మధ్యతరగతి విద్యార్థులకు గుణాత్మకమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి గారిదే అని పేర్కొన్నారు. గత ప్రభుత్వాల హయాంలో నిర్మించిన కస్తూర్బాగాంధీ పాఠశాలలో సరైన వసతుల్లేక విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు అని అన్నారు.ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు కోట్లాది రూపాయలను ఖర్చు చేసి అన్ని హంగులతో నూతన భవనాలను నిర్మిస్తున్నారు అని పేర్కొన్నారు. గురుకుల హాస్టల్ విద్యార్థుల ఆలనా పాలన చూస్తున్న ప్రజా ప్రభుత్వం 40% డైట్ చార్జీలు, 200 శాతం





కాస్మోటిక్ ఛార్జీలు పెంచిన కాంగ్రెస్ ప్రభుత్వం.
విద్యార్థులకు పోషకాలతో కూడిన పౌష్టికాహారం అందించడంపై హర్షం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు.గురుకుల హాస్టల్ విద్యార్థులకు అభయ హస్తంగా మారిన కాంగ్రెస్ ప్రభుత్వం
పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే దృఢసంకల్పంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్,మాజీ వైస్ ఎంపీపీ వేంకటేశ్వర్లు,మాజీ జడ్పీటీసీ సలహాదారుడు యుగంధర్ రెడ్డి, డి ఈ శైలజ, ఎంఈఓ నాగేశ్వర్ నాయక్, ఎంపిడిఓ బాలరాజు రెడ్డి, ఏ ఈ లస్కర్, ప్రిన్సిపాల్ సరళ,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్య నాయక్,ఆయా మండలాల వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






# భవనాలకు అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### - మున్సిపల్ కమిషనర్‌కు వినతి

**చౌటుప్పల్, జూన్ 18 (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ మునిసిపాలిటీ పరిధిలోని కంచరకుంట్ల కాలనీలో గల నారాయణ స్కూల్, 13వ వార్డ్ లోగల అంబిటాస్ స్కూల్, శ్రీ చైతన్య స్కూల్ భవనాలకు మునిసిపాలిటీ పరిమిషన్ లేకపోయినప్పటికీ పాఠశాలలను నడిపిస్తున్న దానిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డికి బిఆర్ఎస్వీ మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు నలపరాజు రమేష్, ప్రధాన కార్యదర్శి ఒంటెద్దు లింగస్వామి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాదేవి శివ, నోముల సుకుమార్ రెడ్డి, మహ్మద్ అలీ తదితరలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రాజ్యంలో పేద ప్రజల ఆశలు నెరవేరుతున్నాయి

### మాజీ మున్సిపల్ అధ్యక్షులు మొగుదాల రమేష్ గౌడ్

**చౌటుప్పల్, జూన్ 18 (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని 9వ వార్డులో మునుగోడు ముద్దుబిడ్డ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన దోర్నాల అంజమ్మవారికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ బుధవారం నిర్వహించారు. ఈ



సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కలలు సహకారం చేస్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ నెంబర్ దండు అరుణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సురుకంటి బాలకృష్ణారెడ్డి మలిగే సాయి పాలకూర సందీప్ పాల్గొన్నారు.

# బుద్వేల్ గ్రామంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**మైలర్‌దేవ్‌పల్లి, 18 జూన్ (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గం సర్కిల్ పరిధిలోని బుద్వేల్ గ్రామానికి చెందిన భాస్కర్ రెడ్డి, రాజేందర్ కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంర్ఫ్) ద్వారా మంజూరైన ఆర్థిక సహా



యాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ ప్రకాష్ గౌడ్ చెక్కుల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... అనుకోని ఆపదల సమయంలో ప్రజలకు అండగా నిలవడం ప్రభుత్వ బాధ్యత. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఈ సిఎం రిలీఫ్‌ఫండ్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చారు. ఈ సహాయంతో పీడిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక ఊరట లభిస్తుంది, అని పేర్కొన్నారు. సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకున్న కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అంతర్జాతీయ గ్రాప్లింగ్ టోర్నీలో మణికొండ యువకుడికి డబుల్ కాంస్యం

### కజకిస్థాన్ వరల్డ్ కప్ ర్యాంకింగ్ సిరీస్‌లో కైలాష్ కిరణ్ చరిత్ర

**మైలర్‌దేవ్‌పల్లి, 18 జూన్ (వార్త వేదిక సూర్య):** కజకిస్థాన్ రాజధాని అస్తానాలో జరిగిన గ్రాప్లింగ్ వరల్డ్ కప్ ర్యాంకింగ్ సిరీస్‌లో మణికొండ ప్రాంతానికి చెందిన కైలాష్ కిరణ్ అద్భుత ప్రదర్శన కనబరిచారు. జిఐ మరియు నాన్-జిఐ సీనియర్ విభాగాల్లో రెండు కాంస్య పత కాలను (డబుల్ బ్రాంజ్ మెడల్స్) గెలుచుకుని దేశానికి గౌరవం తీసుకొచ్చారు. ఈ విజయంతో కైలాష్ అంతర్జాతీయ స్థాయిలో తన సత్తా



చాటడమే కాకుండా, మణికొండ ప్రాంతానికి కూడా మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చారు. గ్రాప్లింగ్ క్రీడలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం గర్వకారణమని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కొనియాడారు. ఆయన నివాసంలో కైలాష్ కిరణ్‌ను అభినందించి శాలువాతో సత్కరించారు.





# గట్టుప్పల మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా..

### -ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

### గట్టుప్పలలో ఎమ్మెల్యే విస్తృత పర్యటన

**గట్టుప్పల, జూన్18.వార్త వేదిక సూర్య:** గట్టుప్పల మండలన్నీ అన్ని రంగాల్లో అబివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రం లో విస్తృతంగా పర్యటించారు. మండల కేంద్రంలో నిలిచిపోయిన పాఠశాల అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. కాలినడకన ప్రధాన రోడ్డుపై వెళ్తూ పట్టణంలో రోడ్లు పరిశీలించారు. డబుల్ రోడ్డు నిర్మాణం చేపడతామని తెలిపారు.

పలువురు ఇందిరమ్మ ఇండ్లు రానివారు ఎమ్మెల్యేని కలిసి ఇండ్లు కేటాయించాలని పలువురు విన్నవించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు ఇప్పిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నా రాజీనామా తోనే మండలం ఏర్పడిందని మండలాన్ని సరికొత్త హంగులతో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఖమ్మం లింగమ్మకు వైద్య ఖర్చులకు 10.000 రూ. ఎమ్మెల్యే అందజేశారు.

ఈ కార్యక్రమంలో డిసిసిబి చెర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, ఎంపిడిఓ మధవరెడ్డి, దండు యాదగిరి రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నామని జగన్నాథం, సీనియర్ నాయకుడు కంచుకట్ల సంపత్, ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి కన్వీనర్ కంచుకట్ల సుభాష్, పంచాయతీ సెక్రెటరీ షఫి విరమల్లా శ్రీశైలం, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రావుల రమేష్ ,,సామల యాదయ్య, సీనియర్ నాయకులు బిమగాని మల్లేశం చెరుపల్లి సతయ్య, పగిల్లా శంకర్, చేరుపల్లి ఆంజనేయులు, దోర్నాల భరద్వాజ్, పర్వతాలు,పెదగని రాఘవేంద్ర బాల్రెడ్డి, పగిల్లా యాదయ్య, బందారు అంజయ్య, కర్నాటి గణేష్, హనుమంతు, మొద్దు గణేష్, బిమనపల్లి రాములు, ఎండి అబ్బాస్ రాంబాబు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు డబల్ బెడ్ రూం ఇండ్లను మంజూరు చేస్తాం..

### - జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల, జూన్ 18 (వార్త వేదిక సూర్య):** జగిత్యాల జిల్లా కేంద్రంలో దేవిశ్రీ గార్డెన్‌లో బుధవారం నాడు నిర్వహించిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా మహాసభకు హాజరైన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గారు. అనంతరం TWJF ఐడీ కార్డు లను సభ్యులకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా మీడియా పనిచేస్తుంది. సమాజంలో ప్రజల చైతన్యానికి జర్నలిస్ట్ లు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మరియు దేశ స్వాతంత్ర్యం లో మీడియా పాత్ర అందరికి తెలిసిందే.. మీడియా మిత్రులకు ఇండ్ల స్థలాలు, అక్రిడేషన్ ,విద్య,హెల్త్ కార్డ్లు తదితర అంశాలపై నాకు పూర్తి అవగాహన ఉంది,ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.

జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్‌కు స్థలం కేటాయించి నిధులు



మంజూరు చేసి భవనం నిర్మాణం చేయటం చాలా సంతృప్తి కలిగింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..తప్పుడు వార్తలను ఖండించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల




జ్యోతి లక్ష్మణ్,రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య,సంజీవ రాజు, ఎన్నం కిషన్,టివి సూర్యం, క్యాదసు నాగయ్యా,జుంబర్తి శంకర్, చెట్పల్లిసుధాకర్, ప్రభాత్,రంగు మహేష్,నాగరాజు,గట్టు రాజు, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.







# అరిటాకు భోజనం హోటల్ ప్రారంభించిన మాజీ మున్సిపల్ చైర్మన్ వేను రెడ్డి రాజు

**చౌటుప్పల్, 18 జూన్ (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ మండల కేంద్రంలో విజయవాడ హైవేలో చౌటుప్పల పద్మావతి ఫంక్షన్ హాల్, బిఈడి కాలేజ్ ఆవరణంలో అరిటాకు భోజన హోటల్ బుధవారం ప్రారంభోత్సవం మాజీ మున్సిపల్ చైర్మన్ వేను రెడ్డి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వెన్నరెడ్డి రాజు మాట్లాడుతూ ప్రజలకు వృశ్చికమైన భోజనం వంటకాలు అందించినప్పుడు ప్రజల మన్ననలు పొందుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ ప్రెసిడెంట్ బత్తుల శ్రీశైలం, తెలుగుదేశం పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి బడుగు లక్ష్మయ్య, సింగిల్ విండో చైర్మన్, చింతల దామోదర్ రెడ్డి, పెద్దిటి బుచ్చిరెడ్డి, గుమ్మడి అంజిరెడ్డి, చౌటుప్పల్ మున్సిపల్ టిడిపి అధ్యక్షులు సుంకర జంగయ్య గౌడ్, టిడిపి మండల్ ప్రధాన కార్యదర్శి వర్గాల వెంకటేశం గౌడ్, టిఆర్ఎస్ నాయకులు భూమిరెడ్డి వెంకట్రెడ్డి, పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొబ్బిళ్ళ మురళి,ఉడుగు రమేష్, టిడిపి సీనియర్ నాయకులు ముత్యాల పాపిరెడ్డి, నల్ల పర్వతాలు యాదవ్, గోవిందా చారి, తడక కోటేష్, కామిశెట్టి చంద్రశేఖర్, తూర్పునూరి నరసింహ గౌడ్, సుర్వి నరసింహ గౌడ్, జలంకి రవి, టీడీపీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సిలివెరు రాజు, మున్సిపల్ తెలుగు యువత అధ్యక్షులు బోదుల గణేష్, ముత్యాల ప్రభాకర్ రెడ్డి, తాడూరు పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస కాలనీలో కమిటీ హాల్ ప్రారంభోత్సవం

### - కార్పొరేటర్ కళ్లెం నవజీవ రెడ్డి

**ఎల్ బి నగర్, జూన్18(వార్త వేదిక సూర్య):** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస కాలనీలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ వాసులందరూ వివిధ ప్రాంతాలకు చెందిన వారైనా ఒక చోట స్థిరపడి కలిసికట్టుగా ఉంటూ కమ్యూనిటీ హాల్ నిర్మించుకోవడం అభినందించవలసిన విషయమని, అదేవిధంగా కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ స్థల దాతలు పిషాటి శ్రీకాంత్ రెడ్డి , అలగరస్వామి, రాజేంద్రన్ , నిర్మాణ దాతలైన కుంచారం బాల్ రెడ్డి , మరియు కుమారులు వెంకట్ రెడ్డి , జైపాల్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ గౌరవ అధ్యక్షులు మాణిక్ రెడ్డి, జైపాల్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, మరియు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు క్రిష్ణ, ధర్మ



రెడ్డి,శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి కాలనీ వాసులు మహిళలు యువత తదితరులు పాల్గొన్నారు.



# వివేకానంద కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలపై ఎమ్మెల్యేకి వినతి

### - ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్ బి నగర్, జూన్ 18(వార్త వేదిక సూర్య):** హస్తినపురం డివిజన్ పరిధిలోని వివేకానందకాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తమ కాలనీ యొక్క సమస్యల మీద ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. గత కొంతకాలం నుంచి డ్రైనేజీ, త్రాగునీరు, సీ.సీ.రోడ్లు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాము అని తెలిపారు. మురుగునీరు రోడ్ల మీదకు వచ్చి కాలనీలో దుర్వాసన వచ్చి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాము. వెంటనే సంబంధించిన సుధీర్ రెడ్డి వాటర్ వర్క్స్ అధికారులకు ఫోన్ చేసి సంబంధించిన ప్రదేశంలో పర్యటించి తగు సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా డ్రైన్స్ సమస్యలు పరిష్కారం చేసి, మంచినీటి సౌకర్యం కల్పించి అనంతరం రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు.దానికి కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మీర్పేట్ ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**మహేశ్వరం, 18 జూన్ (వార్త వేదిక సూర్య):** మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాల మరియు జూనియర్ కళాశాలను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో సాన్నిహితంగా మాట్లాడిన ఎమ్మెల్యే వారి అభిప్రాయాలు, అవసరాలు తెలుసుకున్నారు. విద్యా ప్రమాణాలపై ఆసక్తి చూపుతూ, ఉపాధ్యాయులతో కలిసి శిక్షణా విధానాలపై సమీక్ష నిర్వహించారు. పిల్లలతో కలిసి ఓ హర్షాతిరేక వాతావరణాన్ని సృష్టించిన ఎమ్మెల్యే, వారందరికీ స్వీట్లు పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్శనలో స్థానిక



ప్రజాప్రతినిధులు, అధికారులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చిరును డ్రిల్ మాస్టర్ చేసిన అనిల్ రావిపూడి

అనిల్ రావిపూడి దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా ఓ సినిమా రూపొందుతున్నది. సంక్రాంతికి వస్తున్నాం మూవీ తర్వాత అనిల్ రావి పూడి కాంబోలో వస్తున్నా ఈ సినిమాపై ఇప్పటి నుండే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను భారీ చిత్రాల నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి,సుష్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చిరు సరసన నయనతార హీరోయిన్ గా నటిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ముస్సోరీలో జరుగుతోంది. చిరంజీవి, కేథరీన్ మరియు నయనతార కాంబినేషన్‌లో ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నాడు దర్శకుడు అనిల్ రావిపూడి. అయితే ఈ సినిమాలో మెగాస్టార్ చిరు స్కూల్ లో పిల్లలకు ఆటలు నేర్పించే డ్రిల్ మాస్టర్ పాత్రలో కనిపించబోతున్నాడు. బాలయ్యను కేర్ టేకర్‌గా వెంకీని కాప్ రోల్ లో చూపించి మెప్పించిన ఈ యంగ్ డైరెక్టర్ ఇప్పుడు చిరును డ్రిల్ మాస్టర్‌గా చూపిస్తున్నారు. ఈ సినిమాతో వింటేజ్ చిరు మరోసారి ప్రేక్షకులను అలరిస్తాడని మెగా ఫ్యాన్స్ భావిస్తున్నారు. మాస్ మ్యూజిక్ స్పెషలిస్ట్ భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న చిరు అనిల్ సినిమాను 2026 సంక్రాంతి కానుకగా రిలీజ్ చేస్తామని ఇదివరకే ప్రకటించారు మేకర్స్. అందుకు అనుగుణంగానే షూట్‌ను చకచక ఫినిష్ చేస్తున్నారు. భారీ అంచనాల మధ్య వస్తున్న చిరు? అనిల్ కాంబో ఎంతటి సంచలనం సృష్టిస్తుందో చూడాలి.

### విశ్వంభరలో సాంగ్ మ్యూజిక్

# భీమ్స్‌కు అప్పగింత

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్నసినిమాలలో విశ్వంభర ఒకటి. బింబిసారా దర్శకుడు వసిష్ఠ మల్లిడి డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమా సోషియో ఫాంటాషి నేపథ్యంలో తెరకెక్కుతుంది. చిరు సరసన కోలీవుడ్ స్టార్ బ్యూటీ త్రిష హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ కు మంచి స్పందన లభించింది. చాలా కాలంగా సెట్స్ పై ఉన్న విశ్వంభర ఎప్పుడో విడుదల కావాల్సి ఉంది. కానీ కొంత రీషూట్స్ మరికొంత రీ వర్క్ చేస్తున్నారు. ఈ సినిమాకు ఆస్కార్ విన్నర్ ఎం ఎం కీరవాణి ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. విశ్వంభర ఫస్ట్ లిరికల్ ' రామ రామ' అనే సాంగ్ ను కూడా రిలీజ్ చేసారు. అయితే ఇప్పుడు ఈ సినిమా కోసం కీరవాణిని కాదని మరొక యంగ్ మ్యూజిక్ డైరెక్టర్ వర్క్ చేయబోతున్నాడు. సంక్రాంతికి వస్తున్నాం, ధమాకా వంటి సూపర్ హిట్ ఆల్బమ్స్ ఇచ్చిన భీమ్స్ సిసిరోలియో విశ్వంభరకు సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమాలో ఓ స్పెషల్ మాస్ సాంగ్ ను కంపోజ్ చేసే భాద్యతలు భీమ్స్ కు అప్పగించింది టీమ్. అందుకోసం వర్క్ కూడా స్టార్ట్ చేసాడు భీమ్స్. మిగిలిన సినిమా మొత్తం షూటింగ్ ఫినిష్ చేసారు. భీమ్స్ చేసే సాంగ్ షూట్ ఒక్కటే బ్యాలెన్స్ ఉంది. మరి చిరు కోసం భీమ్స్ ఎటువంటి సాంగ్ ఇస్తాడో చూడాలి.సోషియో ఫాంటాసి కథ నేపథ్యంలో సాగే ఈ సినిమా రిలీజ్ డేట్ ఎప్పుడు అనేది క్లారిటీ లేదు.





# ది రాజాసాబ్.. ఓ ఎమోషనల్ స్టోరీ


### చిత్రకథపై దర్శకుడు మారుతి

ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'ది రాజాసాబ్' బిగ్గెస్ట్ హారర్ ఫాంటసీ ఫిల్మ్‌గా సిద్ధమవుతోంది. ఈ సినిమా కథను ఉద్దేశించి దర్శకుడు మారుతి జాతీయ మీడియాతో మాట్లాడారు. ఇదొక ఎమోషనల్ స్టోరీ అని చెప్పారు. ప్రేక్షకులు తప్పకుండా కనెక్ట్ అవుతారన్నారు. ఇలాంటి కాన్సెప్ట్ ఇండియన్ స్క్రీన్స్‌పై ఇప్పటివరకూ రాలేదన్నారు. 'ఇదొక ఎమోషనల్ ఫిల్మ్. ఎన్నో భావోద్వేగాలు ఇందులో ఉంటాయి. తాతయ్య, నానమ్మ, మనవడి కథను ఇందులో చూపించనున్నాం. స్క్రీన్‌పై చూసిన తర్వాత ప్రేక్షకులు తప్పకుండా కనెక్ట్ అవుతారు' అని మారుతి తెలిపారు. 'హవేలి రాజ్‌మహల్' సెట్, వీఎఫ్ఎక్స్ వర్క్‌ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. 'ప్రభాస్ చిత్రాలకు ఉన్న క్రేజ్‌ను దృష్టిలో ఉంచుకుని, కథకు అనుగుణంగా భారీ సెట్స్ ఏర్పాటుచేశాం. వీఎఫ్ఎక్స్ విషయానికి వస్తే.. ప్రభాస్ సినిమాపై ప్రేక్షకుల్లో ఒక అంచనా ఉంటుంది. దానికి తగ్గట్టుగా వీఎఫ్ఎక్స్ వర్క్‌పై దృష్టిపెట్టాను. అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నాం. నిర్మాణ సంస్థ కూడా బడ్జెట్ విషయంలో ఎక్కడా వెనుకాడలేదు. ప్రేక్షకులను మేము మోసం చేయాలనుకోవడం లేదు. వాస్తవికతకు వీఎఫ్ఎక్స్‌ను జోడించాలనేదే మా ఉద్దేశం. పూర్తిస్థాయిలో ఒక అబద్ధపు ప్రపంచాన్ని సృష్టించడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు' అని ఆయన చెప్పారు. సినిమా కోసం ప్రభాస్ ఎంతో శ్రమించారన్నారు. ప్రేక్షకులకు అద్భుతమైన చిత్రాన్ని అందించేందుకు ఆయన అన్నివిధాలుగా కష్టపడుతుంటారని వివరించారు. డిసెంబర్ 5న పాన్‌ఇండియా స్థాయిలో ఈ సినిమా విడుదల కానుంది. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కథా నాయికలు. సంజయ్‌దత్ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా టీజర్ విడుదలైంది. ప్రభాస్ వింటేజ్ లుక్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సుమారు 3 గంటల నిడివితో ఇది విడుదల కానుందని టీజర్ రిలీజ్ ఈవెంట్‌లో మారుతి తెలిపారు. 'రాజాసాబ్' కోసం నిర్మించిన హవేలి రాజ్‌మహల్ సెట్‌ను టీమ్ ఇప్పటికే మీడియాకు చూపించింది. దాదాపు రూ.7 కోట్లకు పైగా ఖర్చుతో ప్రొడక్షన్ డిజైనర్ రాజీవన్ నిర్మించిన ఆ సెట్ సినిమాకి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి.



# కియారా కోసం యష్ త్యాగం

కేజీఎఫ్' సిరీస్ ద్వారా దేశవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్న కన్నడ స్టార్ యష్.. తన కొత్త ప్రాజెక్ట్ 'టాక్సిక్' కోసం మరింత ఆసక్తికరంగా ప్రిపేర్ అవుతున్నారు. జాతీయ అవార్డు గ్రహీత గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తుండగా, ఇప్పటికే యష్ బర్త్‌డే స్పెషల్‌గా విడుదలైన గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ లభించింది.ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ స్టార్ కియారా అద్వానీ కూడా నటిస్తున్నారు. అయితే చిత్ర షూటింగ్ మొదలైన కొద్దికాలానికే కియారా గర్భవతిగా మారిన విషయం తెలిసిందే. అయితే గర్భవతిగా ఉన్న కియారాకు షూటింగ్ షెడ్యూల్ సులభంగా ఉండాలనే ఉద్దేశంతో, యష్ తన భాగమైన కొన్ని ముఖ్యమైన సన్నివేశాల షూటింగ్‌ను, బెంగళూరులో కాకుండా, ముంబైకి మార్చాలని నిర్ణయించారట. దీంతో ఆమెకు ప్రయాణ బాధ్యత తగ్గింది. ముంబైలోనే యష్, కియారాల మధ్య సన్నివేశాలను, త్వరగా షూట్ చేసి పూర్తి చేశారట. ఈ విషయం బయటకు వచ్చాక, యష్ సెన్సిటివిటీ, సహనభావం చూసిన ప్రేక్షకులు, అభిమానులు ఆయన పై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఒక నటీమణి ఆరోగ్యాన్ని పరిగణనలోకి తీసుకుని, షూటింగ్ లొకేషన్ మార్చడం నిజంగా అరుదైన విషయం అని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇక ఈ భారీ పాన్-ఇండియా ప్రాజెక్ట్ కన్నడతో పాటు తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో కూడా విడుదల కానుంది.



### జూలై 25కు కింగ్‌డమ్

# లాక్ అయ్యిందా?

విజయ్ దేవరకొండ కెరీర్‌లో తెరకెక్కుతున్న అత్యంత కీలకమైన చిత్రం 'కింగ్‌డమ్'. తాజా సమాచారం ప్రకారం, 'కింగ్‌డమ్' సినిమా జూలై 25న, శుక్రవారం విడుదల కానుందని ఓ వార్త వైరల్ అవుతుంది. అధికారికంగా ఈ విషయంపై మేకర్స్ ప్రకటించనప్పటికీ, ఆ డేట్‌కే సినిమాను ప్లాన్ చేశారని ప్రచారం సాగుతోంది. పాన్ ఇండియా స్థాయిలో విడుదలవుతున్న ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో భారీగా అంచనాలు ఉన్నాయి. గతంలో లైగర్, ఫ్యామిలీ స్టార్ వంటి ప్లాప్స్ కారణంగా.. విజయ్ మార్కెట్ మీద చాలా ప్రభావం పడింది. ఈ నేపథ్యంలో 'కింగ్‌డమ్' ద్వారా తన కెరీర్‌ను మళ్లీ పైకి తీసుకెళ్లాలన్న నమ్మకంతో విజయ్ అడుగులు వేస్తున్నాడు. ఇక ఈ చిత్రానికి జెర్సీ వంటి హిట్‌ను అందించిన గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నారు.విజయ్ దేవరకొండ కెరీర్‌లోనే ఇది అత్యధిక బ్జడెట్ కలిగిన పాన్ ఇండియా చిత్రం. ఇక ఇప్పటికే విడుదలైన టీజర్ సినిమాపై భారీ హైప్‌ను క్రియేట్ చేయగా. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, విజయ్ లుక్ అన్నీ కలిసి సినిమాపై పాజిటివ్ బజ్ తెచ్చాయి. అయితే, టీజర్ తర్వాత ఎలాంటి ప్రమోషనల్ మెటీరియల్ విడుదల కాలేదు. పాటలు, ట్రైలర్ లేదా మీడియా ఈవెంట్లపై ఎటువంటి అప్‌డేట్లు లేకపోవడం కొన్ని అనుమానాలు మొదలయ్యాయి. సాధారణంగా ఇలాంటి భారీ చిత్రాలు విడుదలకు రెండు నెలల ముందే సాంగ్స్, ఈవెంట్లు మొదలవుతాయి. కానీ 'కింగ్‌డమ్' మేకర్స్ ఇప్పటికీ ప్రమోషనల్ కార్యక్రమాలపై మౌనమే పాటిస్తున్నారు. ఫ్యాన్స్ మాత్రం చిత్రయూనిట్ నుంచి అధికారిక ప్రకటన కోసం ఆతురతగా ఎదురుచూస్తున్నారు. తన కెరీర్‌ను మళ్లీ నిలబెట్టుకోవాలనుకునే విజయ్ దేవరకొండకు ఈ సినిమా ఎంతో ముఖ్యం. మరి ఏం జరుగుతుందో చూడాలి.



# మైత్రీకి లాభాల పంట ఖాయమేనా?

టాలీవుడ్ లో ఈ వారం రిలీజవుతున్న సినిమాల్లో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన 8 వసంతాలు సినిమా కూడా ఒకటి. దీంతో పాటే అదే రోజున ధనుష్- నాగార్జున- శేఖర్ కమ్ముల కాంబినేషన్ లో తెరకెక్కిన కుబేర కూడా రిలీజవుతుంది. కుబేర తో కంపేర్ చేస్తే 8 వసంతాలు చిన్న సినిమానే అయినప్పటికీ, ఈ రోజుల్లో చిన్న సినిమా అని లైట్ తీసుకోవడానికి లేదు.

చిన్న సినిమాలుగా రిలీజై బ్లాక్ బస్టర్లుగా నిలిచిన సినిమాలు ఈ మధ్య ఎన్నో ఉన్నాయి. టిల్లూ ఫ్రాంచైజ్ సినిమాలతో పాటూ మత్తు వదలరా రెండు సినిమాలు, రీసెంట్‌గా వచ్చిన కోర్టు ఎలాంటి సక్సెస్‌ను అందుకున్నాయో చూస్తూనే ఉన్నాం. అందుకే ఇప్పుడు టాలీవుడ్‌లోని అగ్ర నిర్మాణ సంస్థలు కూడా చిన్న, మీడియం రేంజ్ సినిమాలపై ఫోకస్ చేస్తున్నాయి.

అందులో భాగంగానే కథ నచ్చడంతో కొత్త వాళ్లైనప్పటికీ కథను నమ్మి 8 వసంతాలు సినిమా చేశారు మైత్రీ నిర్మాతలు. ఈ సినిమా మొదలు పెట్టినప్పుడు ముందు అనుకున్న బడ్జెట్ రూ.4 కోట్లు. కానీ తీరా సినిమా పూర్తయ్యే నాటికి అది రూ. 12 కోట్లకు చేరింది. బడ్జెట్ పెరగడంతో అవుట్‌పుట్ కూడా బాగా వచ్చిందంటున్నారు. ఆల్రెడీ నాన్ థియేట్రికల్ రూపంలో రూ.9 కోట్లు నిర్మాతలకు వచ్చేశాయి. అంటే సినిమా బ్రేక్ ఈవెన్ అవాలంటే రావాల్సింది మరో మూడు కోట్లు మాత్రమే. మైత్రీ బ్రాండింగ్ తో రిలీజ్ అవుతున్న 8 వసంతాలు సినిమాకు అది పెద్ద కష్టమేమీ కాదు. దానికి తోడు ఎలాగూ సినిమా నుంచి వచ్చిన టీజర్, సాంగ్స్, ట్రైలర్ అన్నీ ఆడియన్స్ కు మంచి ఫీల్ ను అందించడంతో పాటూ సినిమాపై అంచనాలను కూడా బాగా పెంచాయి.

కాబట్టి సినిమాకు మంచి టాక్ వస్తే మైత్రీ నిర్మాతలకు లాభాల పంట ఖాయం. అసలే ఈ మధ్య టాలీవుడ్ లో ఫుల్ లెంగ్త్ లవ్ స్టోరీ వచ్చి చాలా కాలమైంది. ఇప్పుడు 8 వసంతాలు సినిమాకు మంచి టాక్ వస్తే ఆ లోటు తీరినట్టే. యూత్ కూడా ఈ సినిమా కోసం థియేటర్లకు క్యూ కట్టే ఛాన్సుంది. సినిమాపై నమ్మకంతో నిర్మాతలు ఈ సినిమాకు ముందు రోజే ప్రీమియర్లు వేసే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఒకవేళ ప్రీమియర్ల నుంచి పాజిటివ్ టాక్ వస్తే మాత్రం ఈ సినిమాకు మంచి ఓపెనింగ్స్ వచ్చే అవకాశముంది.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**